Andhra Jyoti, Vijayawada. Regd. No. H. 543 ఉదయం ~~20-9-18~~ ★★ Telephone: 1343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	2 65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ 2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

~~20-9-18~~ 12-9-18

రైతులకు కొత్త సాధనం

న్యూఢిల్లీ, నవంబర్ 3— విత్తనాలు, రసాయనపు ఎరువులను జల్లడానికి ఉపయోగించే సాధనాలను (డ్రిల్స్) చేరంలో ఉత్పత్తి చేయడానికి కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ నిర్ణయించింది.

ఒక ఎద్దు సహాయంతో ఈ సాధనాన్ని నడపవచ్చు. దానిని తయారుచేయడానికి యూనిట్‌కు ఆరు వందలు మొదలు ఏడు వందల వరకు ఖర్చు కావచ్చు. పరీక్షార్థం దీన్ని ఇప్పటికే సిద్ధం చేశారు.

ఈ రాబోయే పంట కాలంలో పరిశోధనావసరాలకు చెయ్యి డ్రిల్స్‌ను ఉత్పత్తిచేసి, పంపకం జరపాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది.

సంపుటి 6 :: సంచిక 122 | విజయవాడ, నవంబర్ 4, 1965 గురువారం | 6 పేజీలు :: 8 పైసలు

అత్యావసర ప్రాతిపదికపై సరిహద్దు రక్షణ దళం ఏర్పాటు

ప్రభుత్వం చురుకుగా చర్యలను గైకొంటున్నదని లోకసభలో శ్రీ మిశ్రా వివరణ

మొత్తం ఖర్చును కేంద్రం భరించగలదని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 3—

సరిహద్దు రక్షణ దళం ఏర్పాటుకు సంబంధించిన పథకాన్ని అత్యవసర ప్రాతిపదికపై అమలుచేయడం జరుగుతుందని హోం శాఖ ఉపమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోకసభలో వెల్లడించారు.

ఈ దళం ఏర్పాటుకు అవసరమయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం పూర్తిగా భరిస్తుంది.

ఈ దళం కేంద్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమం చురుకుగా సాగిపోతున్నదని, కొద్ది రోజులలో ఈ కార్యాలయానికి అవసరమైన సిబ్బంది నియామకాలు జరుగ గలవని ఆయన అన్నారు.

ఈ దళంలో సెక్టార్, సబ్‌సెక్టార్ విభాగాల ఏర్పాటు, ఈ దళంపై అజ్మాయిషీ అధికారాలను కొత్తగా ఏర్పాటయ్యే సంస్థ డైరెక్టర్ జనరల్‌కు బదిలీ చేయడం వంటి చర్యల అమలుకు చురుకుగా కృషిజరుగుతున్నదనికూడా ఆయన అన్నారు.

ప్రస్తుతం సరిహద్దులలో ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన సాయుధ దళాలే పనిచేస్తున్నాయని, వీటిని పునర్వ్యవస్థీకరించడం, అవసరమైన అదనపుసిబ్బందిని నియమించడం జరుగుతుందని శ్రీ మిశ్రా వివరించారు.

ఈసరిహద్దు రక్షణదళం ఏర్పాటును అస్సాం ప్రభుత్వం వ్యతిరేకించిందన్న వార్త నిజంకాదని, అన్నిరాష్ట్రాలు దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాయని ఆయన వివరించారు.



ఉత్తరప్రదేశ్‌లోని ఆత్మ ఆగ్రస్థావరంలో రక్షణ మంత్రి శ్రీ చావన్ మన సైనికులను వుద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం

లోకంతీరు



"ఒరేయ్, ఒరేయ్! అలా అబద్ధాలు చెబితే విన్ను ఏమంటారో-తెలుసా? పాక్ రేడియో అంటారు!"

ప్రధాని శాస్త్రి అమెరికా ప్రయాణం

నెలాఖరులో సంభవమని శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 3—భారతప్రధాని ప్రత్యేకదూతగా అమెరికా వచ్చిన శ్రీఎస్.కె. పాటిల్ శ్రీ అవెరెల్ హారిమన్‌తో ఇండో-పాక్ వివాదంపై నిన్నఇక్కడచర్చించారు.

ఈ సమావేశానంతరం శ్రీ పాటిల్ పత్రికలవారితో మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అమెరికా పర్యటన ప్రెసిడెంట్ జాన్సన్ ఆరోగ్యం పూర్తిగా కోలుకొనడంపై ఆధారపడి వుంటుందని చెప్పారు.

శ్రీ శాస్త్రి నెలాఖరులో అమెరికా రాగల అవకాశం కలదని తెలిపారు.

ఇండో-పాక్ వివాదంలో సమితిలో అమెరికా ముఖ్యప్రతినిధి శ్రీ గోల్డ్‌బర్గ్ అనుసరించిన వైఖరి హర్షదాయకమని ప్రధాని శాస్త్రి మొన్న చేసిన ప్రకటనను శ్రీ పాటిల్ పునరుద్ఘాటించారు.

ఇండో-పాక్ వివాదం అసాధ్యమైనసమస్యగా తాను భావించడంలేదని భారతమంత్రి పేర్కొన్నారు.

ఇండియాకు అమెరికా సహాయం సమస్యపై తాను హారిమన్‌తో చర్చించలేదని, కాని అమెరికా సహాయంచేయడానికి కొద్దిగా చిక్కులున్నట్టు తాను ముందే ఊహించానని పాటిల్ అన్నారు.

కొన్ని మైలురాళ్ళు సరిహద్దు ప్రాంతాలను మహారాష్ట్రలో చేర్చినందుకు ఏటా నిరసన దినంగా జరుపుతున్న నవంబర్ ఒకటిని మహారాష్ట్ర ఏకీకరణ సమితి ఈ సంవత్సరం జాతీయ రక్షణనిధి దినోత్సవంగా జరిపినట్టు బెల్గాం వార్త.

"కరాచీచే కొత్త స్థావరాల ఆక్రమణకు ఇండియా అనుమతించబోదు"

—శాస్త్రి, చావన్‌ల హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 3—

యుద్ధ విరమణ రేఖకు ఇండియావైపునగల స్థావరాలను ఉల్లంఘనలద్వారా పాకిస్తాన్ ఆక్రమించుకొనడానికి ఇండియా అనుమతించజాలదని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి, రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్‌లు నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి హామీ నిచ్చినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ యుద్ధ విరమణ ఉల్లంఘనల సంఖ్య తగ్గినప్పటికీ, కొత్త స్థావరాలను ఆక్రమించుకొనడానికి వారు తరచు యత్నిస్తున్నారన్న విషయం వాస్తవమని ఆయన అన్నారు.

కార్యవర్గం శ్రీ శాస్త్రి అధ్యక్షతన నేడు సమావేశమై యుద్ధ విరమణకు సంబంధించిన వివిధ అంశాలను గురించి చర్చించింది.

భద్రతాసంఘం చర్చలలో అధిక సంఖ్యాకులు యుద్ధవిరమణ స్థిరీకరించడం, సేనల ఉపసంహరణ ముందుగా జరగవలసిన పని అని అంగీకరించినట్టు కార్యవర్గ సభ్యులకు ప్రధాని వివరించారు. భద్రతాసంఘం ప్రస్తుత సమావేశాలలో ఎట్టి తీర్మానం జరుగుతుందో వేచిచూడవలసి వున్నదని ప్రధాని చెప్పారు

పాకిస్తాన్ దురాక్రమణ సమస్య ఉత్పన్నమైనప్పుడు పాకిస్తాన్ దురాక్రమణదారు అని భద్రతాసంఘం అంగీకరించినట్టు కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా చెప్పారు.

ఇండియాపై పాకిస్తాన్ ఆగస్టు 5వ తేదీన దాడిచేసినట్టు భద్రతాసంఘం గుర్తించినదని ఆయన అన్నారు.

మితపక్షాలపై నిషేధం సమస్య

మితపక్షాలను నిషేధించాలని శ్రీ అబిద్ అలీ లేవనెత్తిన సమస్యపై అసంపూర్తి చర్చ జరిగింది.

సింధు నదీజలాల ఒప్పందం త్రిదేశ ప్రపంచ బ్యాంకుకి ఇండియా చెల్లింపులను గురించి సభ్యులు విమర్శించారు. ఈ విషయమై పార్లమెంటులో తాను సమగ్రమైన ప్రకటన చేయగలనని ప్రధాని శాస్త్రి చెప్పారు.

గత అనుభవాల దృష్ట్యా పథకాల పునః పరిశీలన

మంత్రిత్వ శాఖలను ప్రధాని కోరినట్టు లోకసభలో శ్రీ జె. ఎల్. హాథీ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 3—

ఇటీవల కలిగినఅనుభవాలను భవిష్యత్తులో రాగల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తమ పథకాలను, విధానాలను త్వరితంగా పునఃపరిశీలన జరుపవలసిందిగా అందరు మంత్రులను, అన్నిశాఖలను ప్రధాని కోరారు

హోం వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ జె. ఎల్. హాథీ నేడీ విషయాన్ని లోకసభలో తెలియజేశారు.

పాకిస్తాన్ దురాక్రమణ సందర్భంగా పరిపాలనా యంత్రాంగాన్ని పునఃపటిష్ఠంచేస్తూ జారీచేసిన ఉత్తర్వులను కూడా సభవారి ఎదుట ఉంచారు.

వివిధ మంత్రిత్వశాఖలు సమన్వయంతో పనిచేయడానికి సీనియర్ సెక్రటరీలతో ఒక కమిటీ ఏర్పాటయిందని, దీనికి మంత్రివర్గ కార్యదర్శి అధ్యక్షులుగా ఉన్నారని శ్రీ హాథీ ప్రకటన ననుసరించి తెలుస్తున్నది.

త్వరితగతిని నిర్ణయాలు తీసికునే విధంగా అన్ని మంత్రిత్వ శాఖలు పరిపాలనా యంత్రాంగాన్ని రూపొందించాలని కోరారు. ప్రస్తుతం పరిస్థితికి అనుగుణంగా కార్యక్రమ నిర్వహణ కొనసాగాలన్నారు.

రక్షణావసరాల విషయంలో సాధ్యమైనంత ఎక్కువగా స్వయంసమృద్ధిని సమకూర్చుకోవడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయంలో దిగుమతులకు ప్రత్యామ్నాయ ఏర్పాటుకు వివిధ చర్యలను సూచించారు.

రక్షణ కార్యక్రమాలకు అనుగుణంగా ప్రణాళిక పునఃపరిశీలన జరుగుతుంది, రేపటి రోజున ప్రణాళిక శాఖమంత్రి లోకసభలో సమగ్రమైన ప్రకటన చేస్తారు.

ఆహారోత్పత్తిని పెంపుదల చేయడానికి స్వల్పకాలిక చర్యలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు

ఉథాంట్‌కు అధికారాలు: పశ్చిమరాజ్యాల ఎత్తుగడ

సమితి ప్రధాన కార్యదర్శి భద్రతాసంఘానికి లోబడి పనిచేయాలని రష్యా పునరుద్ఘాటన

ఇండో-పాక్ సమస్యపై ఏకాభిప్రాయం లేనందున సమావేశం తిరిగి వాయిదా

న్యూయార్క్, నవంబర్ 3—

ఇండో-పాక్ వివాదంపై ముసాయిదాతీర్మానాన్ని రూపొందించడంలో విఫలమైనందువల్ల భద్రతాసంఘం రెండవ సారి నిన్న జరిపిన సమావేశంకూడా వాయిదాపడింది.

భారత ఉపఖండంలోని సమితి పరిశీలక బృందంపై సమితి ప్రధాన కార్యదర్శికి అధికారాలు దఖలుపరచే విషయమై భద్రతాసంఘం సభ్యుల మధ్య అభిప్రాయభేదాలను పరిష్కరించుకొనడంలో విఫలమైనారని అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

ఇదే కారణం వల్ల మొన్న జరగవలసిన భద్రతాసంఘం సమావేశం కూడా వాయిదాపడింది. భద్రతాసంఘం తిరిగి నేటికి వాయిదాపడింది.

యుద్ధ విరమణ పూర్తిగా అమలుజరపాలని, సాయుధ సిబ్బందిని ఉపసంహరించాలని తీర్మానంలో ఉభయపక్షాలను కోరుతున్న అంశం గల మొదటి పేరాను భద్రతాసంఘంలోని సభ్యులందరూ స్థూలంగా ఆమోదించారని అభిజ్ఞవర్గాల వారు పేర్కొన్నారు.

భారత ఉపఖండంలో సమితి పరిశీలక బృందాన్ని అది ప్రారంభమై నప్పటినుంచి మూడు మాసాలవరకే (డిసెంబర్ చివరి వరకు) అట్టిపెట్టాలన్న నిర్ణయాన్ని భద్రతాసంఘం తీసుకోవాలని రష్యా, ఫ్రాన్సులు పట్టుబడుతున్నవి.

భద్రతాసంఘం మరొకవిధంగా నిర్ణయించని పక్షంలో పరిశీలక బృందం తన కార్యక్రమాన్ని కొనసాగించగలదని అమెరికా, బ్రిటన్‌లు ప్రతిపాదించాయి.

పరిశీలక బృందం సమస్యపై రష్యా, ఫ్రాన్సులు వీటో చేయగల అవకాశాలు లేకపోలేదని భావిస్తున్నారు.

పరిశీలక బృందాన్ని విస్తృతం చేయాలా లేదా అనే విషయమై అమెరికా, బ్రిటన్‌ల ప్రతిపాదన ఆధారపడి వున్నదని పేర్కొనబడింది.

సమితిలో అమెరికా ముఖ్య ప్రతినిధి అర్థర్ గోల్డుబర్గ్ పత్రికలవారితో మాట్లాడుతూ సమితి ప్రధాన కార్యదర్శి పాత్ర విషయంలో రెండు వేర్వేరు అభిప్రాయాలపై సమస్య తలయెత్తినదని, అంతే తప్ప ప్రధానంగా పరిశీలక బృందం నిర్వహణ వ్యవహారాలపై కాదని చెప్పారు.

పరిశీలక బృందం నిర్వహణ భద్రతా సంఘం పూర్తి అధీనంలో వుండాలని సమితి ప్రధాన కార్యదర్శి చర్యలను ఆమోదించడం, లేదా తిరస్కరించడం ఈ రెండు విషయాలపై భద్రతాసంఘానికి అధికారముండాలని రష్యా నొక్కి చెబుతున్నది.

కాని, ఉథాంట్ తన నిర్ణయాలపై ఆమోదం పొందడానికి తిరిగి భద్రతాసంఘం వద్దకు వెళ్ళనవసరం లేదని, ప్రధాన కార్యదర్శి హోదాలో తన కార్యనిర్వహణాధికారాలు కొనసాగించవచ్చునని పశ్చిమ రాజ్యాలు వాదిస్తున్నవి.

గట్టెదుద్దినిపల్లివద్ద బస్సు బోల్తా

ఇద్దరి మృతి : మరి ఆరుగురికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, నవంబర్ 3 — మొన్న కరీంనగర్ సమీపంలో రోడ్‌రవాణా సంస్థకు చెందిన బస్సు బోల్తాపడిన కారణంగా ఇద్దరు మరణించారు. ఆరుగురికి తీవ్ర గాయాలు తగిలాయి.

రోడ్డు రవాణా సంస్థకుచెందిన ఈ బస్సు కరీంనగర్ నుంచి హనుమకొండ వెళుతుండగా, గట్టెదుద్దినపల్లి వద్ద బోల్తాపడినట్టు తెలుస్తున్నది. గట్టెదుద్దినపల్లి కరీంనగర్‌కు 12 మైళ్ళ దూరంలో వున్నది. బోల్తాపడిన బస్సులో మొత్తం 45 మంది ప్రయాణీకులు వున్నారు. ఈ దారుణ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. బస్ కండక్టర్‌తోసహా ఆరుగురికి తీవ్రగాయాలు తగిలాయి.

ఆంధ్ర ప్రదేశ్‌లో తోకచుక్క

విజయవాడ నవంబర్ 3—ఇటీవల నాలుగురోజులుగా అగ్నేయదిశలో తెల్లవారుఝామున ప్రకాశవంతమైన పెద్ద తోకచుక్క కనుపించగా ప్రజలు ఆసక్తితో తిలకించినట్టు విశాఖపట్నం, మార్కాపురం, రాజాం, తుని, ఏలూరు, హుస్సేనాబాద్ నుంచి వార్తలు అందాయి.

డాక్టర్ రాధాకృష్ణన్ వార్ధాగంజ్ రాక

వార్ధాగంజ్, నవంబరు 3— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం నాగపూర్ నుంచి ఇక్కడకు వచ్చినప్పుడు అసంఖ్యాక ప్రజానీకం ఆయనకు స్వాగతం చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌తో మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌లు కూడా వచ్చారు.

డాక్టరు రాధాకృష్ణన్ సేవా గ్రామ్ సందర్శించిన తర్వాత నేటి రాత్రి తిరిగి నాగపూర్ వెడతారు.

ఆర్థిక సహాయం లభిస్తే నాగార్జునసాగర్ రెండేళ్లలో పూర్తి

—ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 3—

ఆర్థిక సహాయం లభ్యమయ్యేట్టయితే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఇంకా రెండు సంవత్సరాలలో పూర్తిచేయవచ్చు. ఇదేవిధంగా పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తిఅయిన పక్షంలో దాని కింద రెండు సంవత్సరాల కాలంలో మూడు లక్షల ఎకరాలు సాగుబడి చేయవచ్చునని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక నవంబరు సంచికకు వ్రాసిన లేఖలో వెల్లడించారు.

సుదృఢ దీక్షతోను, నమైక్యంగాపున్న దేశానికి సాధించలేనిదంటూ ఏమీ వుండదు. మన భూభాగంపై దురాక్రమణ జరిపిన పాకిస్తాన్‌ను సంఘటితంగా ఎదుర్కొన్న విధంగానే, ఆహార సమస్య కూడా విజయవంతంగా పరిష్కరించుకొన వచ్చునని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

మన రాష్ట్రంలో ఆహారధాన్యాలు కొంత వరకు మిగులుగానే వున్నాయి. ఆంధ్ర రైతులు కష్టపడి సేద్యం చేయడంలో పేరు గాంచినవారు కనుక మన రాష్ట్రం ఆహార ధాన్యాలలో ఇంకా మిగులును సాధిస్తుంది.

రైతులకు తగినంతగా ఎరువులను లభ్యం చేసినట్టయితే ఆహారధాన్యాలను ఎక్కువగా పండించవచ్చునని అన్నారు. ఈ విషయంలో అవసరమైన ఋణాలను, సమితరి సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చవలసి వున్నది.

జీవనదులకు, తదితర నీటిపారుదల సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్‌లో అధికంగా వున్నాయి. వాటిపై పెక్కు బహుళ ప్రయోజన పథకాలను ప్రారంభించడం జరిగింది. వాటి నిర్మాణ కార్యక్రమం అనేక దశలలో వున్నది. వాటిలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆర్థిక సహాయం లభ్యమయ్యే పక్షంలో ఇంకా రెండు సంవత్సరాలలో పూర్తి చేయవచ్చు. ఇదేవిధంగా పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తి అయ్యేపక్షంలో రెండుసంవత్సరాల కాలంలో దాని క్రింద మూడు లక్షల ఎకరాలు సాగుబడి అవుతాయని ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక నవంబరు సంచికలో "ఆహారరంగంలో యుద్ధం" అన్న శీర్షికలో శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

మన రాష్ట్రంలో 600మైళ్ళ తీరప్రాంతమేకాకుండా చెక్కు లేనన్ని చెరువులు, సరస్సులు ఉన్నాయి. మాంసాహారులకు చేపలు ఆహారమని అందరకు తెలిసిన విషయమే. మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయుచున్నందువలన ఆహారపదార్థాల కొరతసమస్య కొంత వరకు పరిష్కారమవుతుంది. రాష్ట్రంలో మత్స్యపరిశ్రమను అభివృద్ధిచేసే విషయంలో ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకొంటుందని అన్నారు.

వ్యవధిపై కాదని చెప్పారు.

పరిశీలక బృందం నిర్వహణ భద్రతా సంఘం పూర్తి అధీనంలో వుండాలని సమితి ప్రధాన కార్యదర్శి చర్యలను ఆమోదించడం, లేదా తిరస్కరించడం ఈ రెండు విషయాలపై భద్రతాసంఘానికి అధికారముండాలని రష్యా నొక్కి చెబుతున్నది.

కాని, ఉథాంట్ తన నిర్ణయాలపై ఆమోదం పొందడానికి తిరిగి భద్రతాసంఘం వద్దకు వెళ్ళనవసరం లేదని, ప్రధాన కార్యదర్శి హోదాలో తన కార్యనిర్వహణాధికారాలు కొనసాగించవచ్చునని పశ్చిమ రాజ్యాలు వాదిస్తున్నవి.

లోకసభ స్పీకర్‌చే పెక్కు వాయిదా తీర్మానాల త్రోసివేత

న్యూఢిల్లీ, నవంబర్ 3— ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇచ్చిన పెక్కు వాయిదా తీర్మానాలను లోకసభ స్పీకర్ హుకుమ్‌సింగ్ నేడు త్రోసిపుచ్చారు.

ఆ తీర్మానాలలో వారు పేర్కొన్న అంశాలు అత్యవసరమైనవని కాదని, వాటిని వెంటనే చర్చించవలసిందువల్ల వేళానికి ఎట్టి హాని జరుగబోదని పేర్కొంటూ ఆయన వాటిని త్రోసిపుచ్చారు.

ఆ అంశాలను సభలో రానున్నరోజులలో ఏదో ఒక రూపంలో చర్చించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఆ వాయిదా తీర్మానాలు ఇండో-పాక్ పోరాటానికి, వివిధ రాష్ట్రాలలో క్షామానికి, ప్రధాని శాస్త్రి జాన్సన్ ఆహ్వానానికి సంబంధించినట్టివి.

నవంబర్ అయిదవ తేదీన తాను సభలో ఒక ప్రకటన చేయగలనని ప్రధాని శాస్త్రి చెప్పారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయాన్ని కొనసాగిస్తున్నదృష్ట్యా ప్రెసిడెంట్ జాన్సన్ ఆహ్వానానికి ప్రధాని "సమ్మతి" ని గురించిన విషయాన్ని సభవారు చర్చించాలని కమ్యూనిస్టు గ్రూప్ నాయకుడు ప్రొఫెసర్ ముఖర్జీ ప్రభృతులు కోరారు.

జాన్సన్ ఆహ్వానంపై ప్రధాని శాస్త్రి చెప్పిన సమాధానాన్ని గురించి పత్రికలలో పరస్పరవిరుద్ధమైన వార్తలు వస్తున్నవని ఆయన అన్నారు.

పాకిస్తాన్, చైనాలతో ప్రస్తుతం పోరాటం జరుగుతున్న తరుణంలో దేశం యావత్తు సమైక్యంగా వుండవలసినప్పుడు పంజాబ్‌సూబా సమస్యను చర్చించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడంలో గల విజ్ఞతను గురించి సభవారు చర్చించాలని స్వామి రామేశ్వరానంద తనతీర్మానంలో పేర్కొన్నారు.

ఆత్మాహుతి కావించుకొన్న అమెరికన్

వాషింగ్టన్, నవంబరు 3 – అమెరికా ప్రభుత్వ కార్యాలయ మహాభవన ప్రాంగణంలో ఒక వ్యక్తి మొన్న నిప్పంటించుకుని ఆత్మాహుతి కావించుకున్న ఉదంతం తెలియవచ్చింది.

తన 18 మాసాల పసిబిడ్డను భుజాల మీద ఎక్కించుకొని అతడు మొన్న సంజవేళ ప్రభుత్వ భవనం మెట్లదగ్గరికి వచ్చి తనకుతానుగా నిప్పంటించుకున్నాడు. అతడు తర్వాత ఆసుపత్రిలో మరణించాడు.

పసిపాపను కూడా వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. పాప మాత్రం సురక్షితంగానే వున్నది.

ఈ దారుణచర్యకు పాల్పడిన వ్యక్తి నార్మన్ ఆర్. మారిజన్, వయస్సు 31 ఏళ్లు. అతడు ఏ ఉద్దేశంతో ఇందుకు ఉద్యమించాడో ఎవరికి తెలియలేదు. అతడు బజారులలో తిరిగి వస్తువులు అమ్ముకొనేవాడు. వియత్నాం యుద్ధంపట్ల నిరసన వ్యక్తపరచడమే అతని ఆశయం కావచ్చునన్న భావం ప్రబలంగా కానవస్తున్నది.

ప్రభుత్వోద్యోగులు తమ రోజువారీ పని ముగించి గృహోన్ముఖులైన సమయంలో ఈ సంఘటన జరిగింది. వారు అకస్మాత్తుగా మంటను చూచి భయభ్రాంతులై "పాపను విడిచిపెట్టు" అని కేకలు పెట్టారు.

నిప్పంటించుకొన్న వ్యక్తి కూలిపోగానే పసిపాప నేలమీదపడిందని ప్రత్యక్షసాక్షి మేజర్ రిచర్డ్ లండ్‌క్విస్ట్ చెప్పారు.

ప్రెస్ కౌన్సిల్ బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 3— ప్రెస్ కౌన్సిల్ బిల్లును లోకసభ ఆమోదించింది. ఈ బిల్లును రాజ్యసభ ఈవారే ఆమోదించింది.

1965 నవంబర్ 4 గురువారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
కార్తీక శుద్ధ దశమి
దశమి : ఉ॥ 7.41 శతభిషం: మ॥ 11.29
వర్జ్యం : రా॥ 6.25 నుంచి 8.09 వరకు

• • •

1965 నవంబర్ 5 శుక్రవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
కార్తీక శుద్ధ ఏకాదశి
ఏకాదశి : మ॥ 9.17 పూర్వాభాద్ర: మ॥ 1.31
వర్జ్యం : రా॥ 11.43 నుంచి 1.25 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

మరొక అడ్డుపుల్ల

కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వైఖరి ఆంధ్రులకు అంత సహాయకరంగా వున్నట్టు కనిపించదు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన అడ్డుపుల్లలు వేస్తున్నట్టు అప్పుడప్పుడు వార్తలు వస్తూనేవున్నాయి.

ఉదాహరణకు, గోదావరి నదిపై రోడ్డు-బ్రిడ్జి విషయంలో శ్రీ కృష్ణమాచారి అవరోధాలు కల్పించగా, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తీవ్రమైన ఒత్తిడి ఫలితంగా ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం ఆ పథకం అమలుకు అంగీకరించింది. పోతే, విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలోకూడా కేంద్ర ఆర్థిక మంత్రి వైఖరి ఆంధ్రులకు అనుకూలంగా లేదని ఆ మధ్య వార్తలు వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ పట్ల శ్రీ కృష్ణమాచారి "సహాయ నిరాకరణ" వైఖరికి సరికొత్త ఉదాహరణను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న హైదరాబాద్‌లో జరిగిన ఆహార సదస్సులో స్వయంగా వెల్లడించారు. రాష్ట్రంలోని చిన్న నీటి వనరుల పథకాల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఏడుకోట్ల రూపాయల నివ్వగలమని నాలుగు సంవత్సరాల క్రిందట వాగ్దానం చేసింది. ఆ వాగ్దానాన్ని నమ్ముకుని రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాలపై కొన్నికోట్ల రూపాయలను ఖర్చుపెట్టింది. కాని, వాగ్దానం చేసిన సొమ్ము మాత్రం కేంద్రంనుంచి అప్పటికీ, ఇప్పటికీ రానేలేదు.

శ్రీ మొరార్జీదేశాయ్ ఆర్థికమంత్రిగా వుండిగా ఈ వాగ్దానం జరిగింది. దీన్ని అమలు పరచడానికి ఆయన తర్వాత ఆర్థికమంత్రిగా వచ్చినవారికి ఇంతకాలం ఎందుకు పట్టిందో తెలియడంలేదు. చిన్ననీటి పారుదల పథకాల అమలుకు అత్యధిక ప్రాధాన్య మివ్వాలని ఒక ప్రక్క రాష్ట్రాలను పదే పదే కోరుతున్న కేంద్ర ప్రభుత్వం ఆంధ్రకు సంబంధించిన అతి ముఖ్యమైన ఈ పథకాల అమలుకు తానే వాగ్దానం చేసిన ఆర్థిక సహాయాన్ని అందించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నదో అర్థం కావడంలేదు. ఇది కేవలం కావాలనే జరుగుతున్నదా?

మొన్న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చేసిన విమర్శ తీవ్రతను గమనించిన తరువాత ఈ అభిప్రాయానికి రాక తప్పదు.

ఆత్యయిక స్థితి దృష్ట్యా ఆహారరంగంలో స్వయంపోషకత్వాన్ని సాధించాలని దేశం కృత నిశ్చయమై వున్నది. అధికాహారోత్పత్తిని సత్వరంగా సాధించడానికి చిన్న నీటి పారుదల పథకాలు చక్కగా తోడ్పడగలవని అందరు అంగీకరించినట్టిదే. దేశానికి ధాన్యాగారమని పేరెన్నికగన్న ఆంధ్రప్రదేశ్‌లో చిన్న నీటి పారుదల పథకాల ప్రాధాన్యాన్ని కేంద్రంకూడా గుర్తించింది. అయినప్పుడు, యావద్భారత శ్రేయస్సుకు వుపయోగపడే ఈ పథకాల అమలుకు దోహదం చేయడం కేంద్రం కర్తవ్యం కాదా? దేశ శ్రేయస్సుకే వుపయోగపడే ఈ పథకాల అమలుకు అవరోధాలు కలిగించడం సమర్థనీయం కాగలదా?

అమెరికన్ పత్రికల వైఖరి

అమెరికన్ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వాతంత్ర్యం ఒక ప్రధానాంశ మన్నమాట నిజమే. అయితే, అమెరికన్ పత్రికలు నిర్భయంగా, స్వతంత్రంగా వ్రాస్తాయన్నంత మాత్రాన, అవి నిష్పక్షపాతంగా కూడా వ్రాస్తాయని అర్థంకాదు.

ఇటీవలి ఇండో-పాక్ సంఘర్షణలో వాటి పాక్షిక వైఖరి బాగా వెల్లడైంది. పాకిస్తాన్ అనుకూలంగా, ఇండియాకు వ్యతిరేకంగా వార్తలుగాని, వ్యాఖ్యలుగాని ప్రచురించడంలో అవి బ్రిటిష్ పత్రికలతో పోటీ పడినట్టు కనిపిస్తుంది.

"టైమ్" వార పత్రిక ధోరణి ఇందుకొక ఉదాహరణ. వార్తల యాథార్థ్యం కంటె వాటిని ఆకర్షణీయంగా ప్రచురించడం మీదనే దానికి శ్రద్ధ. ఒక అందమైన వాక్యం కోసం నిజాన్ని తారుమారు చేయడానికైనా అది సందేహించదు. హిందువులు అధిక సంఖ్యాకులైన హైదరాబాదు సంస్థానపు ముస్లిం పాలకుడు పాకిస్తాన్‌లో చేరడానికి నిశ్చయించగా, ఇండియా సేనలు పంపించి అడ్డగించినట్టే, ముస్లిములు అధిక సంఖ్యాకులైన కాశ్మీర్ సంస్థానపు హిందూ పాలకుడు ఇండియాలో చేరబోగా పాకిస్తాన్ కూడా సేనలను పంపించిందని ఆ పత్రిక ఇటీవల వ్రాసింది. ఒక ఢిల్లీ పాఠకుడు ఇది యథార్థానికి విరుద్ధమని వ్రాసినదానికి ఆ పత్రిక విచారం వ్యక్తంచేసింది గాని, ఆయన లేఖను మాత్రం ప్రచురించలేదు; తాను పొరపాటును ఒప్పుకున్నట్టు కూడా ప్రచురించలేదు.

ఈ ధోరణి "టైమ్" పత్రికకే పరిమితమైందికాదు; అమెరికన్ పత్రికల సర్వసాధారణ వైఖరికే ఇది నిదర్శనం. భద్రతాసంఘం నుంచి ఇండియా వాకౌట్‌చేసిన ఉదంతాన్ని వక్రంగా చిత్రించినందుకుగాను సమితిలో అమెరికన్ రాయబారి గోల్డ్‌బర్గ్ ఇటీవల తమ పత్రికలను మందలించారు. ఆయన మందలింపును గాని, ఇండియన్ వాకౌట్ ఏ పరిస్థితులలో జరిగిందో ఆయన చేసిన వివరణనుగాని అమెరికన్ పత్రిక లేవీ ప్రచురించలేదట.

అమెరికన్ పత్రికల స్వాతంత్ర్య ప్రియత్వాన్ని పలెనే వాటి సత్య ప్రియత్వాన్ని కూడా మెచ్చుకునే అవకాశాన్ని కూడా అవి మనకిస్తే బాగుంటుంది.

సుకర్ణో ప్రాణభీతి

ప్రజలను అణగద్రొక్కి, వారి హక్కులను కాలరాచి నియంతలు రాజ్యం చేస్తారు. అందువల్లనే, తమ దమననీతికి గురిఅయిన ఏ పౌరుడు ఏ నిమిషాన తమ ప్రాణం తీస్తాడోనని వారు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవిస్తారు.

ప్రాణ రక్షణకోసం వారు పడేపాట్లు ఇన్నన్ని కావు. అంగరక్షకులు లేకుండా వారు అడుగు ముందుకువేయరు. ఏ ప్రజలను వారు తూనీగలకంటె తేలికగా చూస్తారో ఆ ప్రజల సమీపానికి వెళ్ళడానికి ఎంతో హంగామా చేస్తారు.

ఇంత చేసినా, వారికి పీడకలలు వస్తూనే వుంటాయి. తనను నిద్రలో ఎవరో చంపివేసినట్టు కలలు రాగా, నాజీ నియంత హిట్లర్ కలవరిస్తూ లేచి పరుగులెత్తేవాడట!

ఇండొనీసియా నియంత సుకర్ణోకు ఇప్పటికీ ప్రజాభిమానానికి లోటులేదు. అయినా, ఇటీవల ఇండొనీసియాలో ఏర్పడిన కల్లోల పరిస్థితులవల్ల కాబోలు, తన ప్రాణానికి ప్రమాదం ఏర్పడినట్టు ఆయన తన మంత్రివర్గ సభ్యులతో అన్నారట.

నిజానికి, సుకర్ణోపై ఇదివరకు అయిదు సార్లు హత్యాప్రయత్నం జరిగింది. నాలుగు సార్లు తనపై జరిగిన తిరుగుబాటులను ఆయన అణచివేయగలిగాడు. ఒకసారి ఆయన "మెర్డెకా" భవనంపై ఒక సేనాని విమానదాడినే జరిపాడు!

అందువల్లనే, "మెర్డెకా" భవనం దాటి, ఆయన జకర్తా వీధిలోకి రావాలంటే, ఏ రాజ్యాధినేతకు జరగనంత హంగామా జరుగుతుంది. ఆయన కారుకు ముందు ఎనిమిదిమంది సాయుధులైన మోటారు సైకిళ్లు వెడతారు. కారుకు రెండు ప్రక్కలనూ సరిగా ఇదే సంఖ్యలో వారు వుంటారు. వెనుక ఎనిమిది జీపులలో శిరస్త్రాణాలు ధరించిన సాయుధ సైనికులు వుంటారు. ఆ వెనుక మరెన్నో ఎయిర్‌కండిషన్డ్ కార్లు వుంటాయి. తుపాకి గుండ్లు చొరబడని "క్యాడిలక్" కారులో సుకర్ణో కూర్చుంటాడు.

కాబట్టి, సుకర్ణోకు కొత్తగా వచ్చిన ప్రాణభీతిలేదు. కొంతకాలంగా ఆయన ప్రాణభీతితోనే జీవించవలసి వస్తున్నది. నిండా మునిగినవారికి చలి ఏమున్నది?

ప్రపంచ రాజకీయాలు

ప్రాణాలుతీసే అమెరికన్ బాష్పవాయువు: గోబెల్స్‌కే పాఠాలు నేర్పే ప్రబుద్ధుడు

కిందటి వారం అమెరికా సంచార రాయబారి అవెరిల్ హారిమన్‌తో బి.బి.సి. లో ఒక ఇంటర్‌వ్యూ ప్రసారమైనది. కరుడుగట్టిన విధానాలను తియ్యటి మాటలతో వివరించడంలో ఈయన ఘటికుడు. ఈ ఇంటర్‌వ్యూలో వియత్నామ్ సమస్యను గురించి అనివార్యంగా ప్రస్తావన వచ్చింది. అక్కడ అమెరికా అవలంబిస్తున్న విధానం అక్కడి ప్రజల క్షేమానికి అనుగుణమైనదేనని ఆయన పేర్కొన్నారు.

దక్షిణ వియత్నామ్‌ను ఇతర దేశాలు కూడా దాని మానానికి దాన్ని వదిలిపెడితే తాము సైగాన్ నుంచి తమ సేనలను ఉపసంహరించుకొనడానికి అభ్యంతరం లేదని శ్రీ హారిమన్ అన్నారు. పోతే, ఆర్థిక, సైనిక రంగంలో శిక్షణ నిస్తున్న అమెరికన్ "సలహాదార్లు"ను మాత్రం అక్కడే వదలిపెట్టడానికి తాము సంతోషంగా అంగీకరిస్తారట!

"బాష్పవాయువు" అనేది అమెరికన్ ఆయుధాగారంలో చాలా స్వల్పమైన ఆయుధమని ఒక వారం రోజుల క్రిందటే అమెరికా ప్రపంచానికి నచ్చచెప్పడానికి ప్రయత్నించింది. వియత్నామ్‌పై తాము ఆ ఆయుధాన్ని ప్రయోగించగలమని కూడా అది స్పష్టంచేసింది.

కాని, వియత్నామ్‌ను గురించి హారిమన్ చెప్పిన విషయాలకంటె ఎక్కువే నాకు తెలుసు. వాటిలో మొదటిది— బాష్పవాయువు, ఇది అమెరికన్ ఆయుధాగారంలో వున్న ఆయుధాలన్నింటికంటె స్వల్పమైనదనడం నిజమే. అయితే, వీటిలో ఉపయోగించే విషపదార్థాల విషయమై అమెరికా యునైటెడ్ ప్రెస్ ఎప్పుడో వివరించింది.

ఈ బాష్పవాయువులో "క్లోరోఫెనోఫెనోన్" వుంటుంది. ఇది చదరపు మీటరు గాలిలో మూడు మిల్లిగ్రాములుంటే, కండ్లు, చెవులు, ముక్కులు మంటపెడతాయి. నాలుగున్నర గ్రాములుంటే, ఊపిరాడదు. ఎనిమిది గ్రాములుంటే మరణమే!

పోతే, దీనిలోవుండే రెండవ పదార్థం-ఫెనార్స్ జైన్. ఇది చదరపు మీటరుకు 30 మిల్లిగ్రాములుంటే, చావుతప్పదు. దీనిలోవుండే మరొక పదార్థం—థియోఫాస్టెన్. దీనిని జర్మన్‌లు ప్రథమ ప్రపంచసంగ్రామకాలంలో విషవాయువులో ఉపయోగించారు. ఇది అయిదు మిల్లిగ్రాములుంటే, అది తగిలినవ్యక్తి రోదిస్తాడు; ఊపిరాడదు; 20 మిల్లిగ్రాములుంటే కుదరని వ్యాధులు వస్తాయి.

ఈ సమాచారాన్ని అందించినందుకు బ్రిటిష్ వియత్నామ్ కమిటీకి నేనెంతో ఋణపడివున్నాను. ఈ కమిటీలో కొందరు కమ్యూనిస్టులు వుండవచ్చుననుకోండి.

లండన్ లేఖ

పాలా డెక్కింగ్

ఇది యిలావుండగా, ఇటీవలి శస్త్రచికిత్సతాలూకు నీరసంనుంచి ప్రెసిడెంట్ జాన్సన్ అనుకున్న దానికంటే నెమ్మదిగా కోలుకుంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. తాను మంచి ఆరోగ్యవంతుడినని, బలిష్ఠుడినని ప్రపంచానికి నిరూపించాలన్న తాపత్రయంతో తనను త్వరగా ఆసుపత్రి నుంచి ఇంటికి పంపవలసిందిగా ఆయన తన డాక్టర్లను కలుసుకున్నప్పటికీ, అంత పెద్ద ఆపరేషన్‌కు అరువారాలైనా ప్రత్యేకంగా విశ్రాంతి తీసుకోవాలని వారాయనకు సలహా నిచ్చారు.

బహుశా వియత్నామ్ ప్రజలపై ప్రయోగించిన విషవాయువు తిరిగి ఆయనకే కొట్టిందేమో! "ఇలా అనడం పెద్దమనిషి తరహా" కాదని నాకు తెలుసు.

గోబెల్స్‌ను మించిన ఘనుడు

రెవరెండ్ జేమ్స్ ఎండికాట్, ఆయనభార్య మేరీ కలిసి నిర్వహిస్తున్న "కెనెడియన్ ఫాల్ ఈస్ట్ న్యూస్ లెటర్" నాకు టొరెంటో నుంచి పంపబడింది. అది ప్రపంచశాంతిరక్షణను గురించి ఎక్కువగా వ్రాస్తూవుంటుంది. శ్రీఎండికేట్ చైనాకు యావజ్జీవితాంత మిత్రుడు; ఇండియాకు కూడా ఆయన కొద్దికాలం మిత్రుడే. ఇండియాను గురించి ఆయన మంచిగా వ్రాసి చాలాకాలమైంది.

కాని, ఈపత్రిక అక్టోబర్‌పత్రికలో ఇండియాను గురించిన వ్రాసిన వ్రాతలు చాలా అధ్వాన్నంగా వున్నాయి. వాస్తవాన్ని తారుమారుచేసినా బ్రిటిష్ పత్రికలు జాగ్రత్తగా; తెలివిగా చేస్తాయి. కాని, ఈ ప్రబుద్ధుడు చైనా ప్రచారాన్ని మక్కికిమక్కి మింగివేసినట్టు కనిపిస్తున్నది. దానిని జీర్ణం చేసుకోవాలో, దాన్ని చేజుకొనకూడదోనన్న విచక్షణను కూడా ఆయన ప్రదర్శించలేదు.

ఈ ప్రబుద్ధుని లేఖినినుంచి వెలువడిన "ఆణిముత్యాలు" చూడండి, ఎలావున్నాయో!

"పాకిస్తాన్‌పై దాడి చేయడానికి ఇండియా చెప్పిన సాకు ఏమంటే— తనపై తిరుగుబాటు చేయడానికి కాశ్మీర్‌లోకి పాకిస్తాన్ అనేకమంది గెరిల్లాలను పంపిందని! సరిగా ఇదేసాకుతో అమెరికన్‌లు ఉత్తర వియత్నామ్‌పై బాంబులువేశారు. ఈ చర్యను ఇండియా ఖండించింది. అమెరికా, ఇండియాలు చేస్తున్న వాదంప్రకారమే చైనా తన సరిహద్దులో సైనిక చర్యను తీసుకోవచ్చునగదా! ఇండో-పాక్ సంఘర్షణకు, దీనికి సంబంధం వున్నట్టు కనిపించినా, ఇది పూర్తిగా వేరేప్రశ్న! దానిలో ఎవరిది తప్పు, ఎవరిది రైటు అంటే ఇండియా వాదంలో బొత్తిగా పటుత్వం లేదు. కాశ్మీర్‌కు నిజమైననాయకుడు షేక్ అబ్దుల్లాయే."

కాని, ఇంతటితో ఆగలేదు. ఇంకా అధ్వాన్నమైన విషయాలు ఈపత్రికలో వున్నాయి. ఈ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:

"ఆసియాలో ఇండియా అభ్యుదయకాముక రాజ్యంకాదు. దాని పంచవర్ష ప్రణాళికలు అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, జపాన్‌లకు పెట్టుబడిపెట్టడానికి ఆకర్షణలు మాత్రమే. హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమనౌకాదళం వుండడానికి దాని విదేశాంగవిధానం ఆమోదించింది.

"ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య దేశాలైన" చైనా, పాకిస్తాన్‌లపై ఇండియా విషవాయు ప్రయోగం చేస్తున్నదని, మంచిరోజుచూచి తత్ప్రబుద్ధుడు ఒక ప్రకటన చేయవచ్చు!

రెండురకాల ప్రచారం

కమ్యూనిజాన్ని అన్నివిధాల ఏవగించుకునే పశ్చిమ జర్మనీకి చైనాతరహా కమ్యూనిజమంటే అంత ఏవగింపులేదనుకుంటాను. "లివరువ్యాధితో బాధపడుతున్న వారికి చికిత్స" అంటూ పైకిచాలా ప్రమాదరహితమైనదిగా కనిపించే ఒక కరపత్రాన్ని ఈవారం పశ్చిమజర్మనీలో చైనా పంచిపెట్టింది.

కాని, ఈ కరపత్రంలో మాత్రం రష్యన్ రివిజనిస్టులను గురించి, వారి"కిలిబొమ్మ", తూర్పు జర్మనీ అధినేత అయిన వాల్టర్ ఉల్‌బ్రిట్‌ను గురించి నిందాప్రచారం వున్నాయి. అందువల్లనే, బాన్ ప్రభుత్వం దీన్ని చూచీచూడనట్టు వూరుకుంటున్నది.

పశ్చిమ జర్మనీ చేస్తున్న మరొకప్రచారం ఇటీవలనే దృష్టికి వచ్చింది. తూర్పుజర్మనీ, చెకోస్లొవాకియాలనుంచి వచ్చిన నక్కలు ఒక రకమైన వ్యాధిని పశ్చిమజర్మనీలోకి తీసుకువచ్చాయి. నక్కలోక కుచ్చుతో స్త్రీల అలంకరణ వస్తువులను ఇక ఎక్కువగా తయారుచేయాలని ఒక పత్రిక ప్రభుత్వానికి సలహా నిచ్చింది. దీనివల్ల తూర్పు జర్మనీ నక్కలను చంపడం ద్వారా ఆ వ్యాధిని నిరోధించవచ్చు; వాటి తోకల కుచ్చులతో అలంకరణ వస్తువులను తయారుచేయవచ్చు.

పార్టీలలోగిల్బర్ట్

సమితిలో ఇండియా మిత్రుడు

నికొలయ్ ఫెడరెంకో

సమితిలో అమెరికా ప్రతినిధి బాధ్యతకంటె రష్యా ప్రతినిధి బాధ్యత క్లిష్టతరమైనది. సమితిలో అమెరికాకు కావలసినంత మెజారిటీ వున్నది. వాదంలోని పటుత్వం ఎలావున్నా, సంఖ్యాబలంతో నెగ్గుకు రాగల అవకాశం అమెరికాకు వున్నది.

కాని, రష్యా పరిస్థితి ఇందుకు భిన్నం. సమితిలో దానికి గల సంఖ్యాబలం చాలా స్వల్పం. అందువల్ల, రష్యన్ ప్రతినిధి వ్యక్తిగత సామర్థ్యం, ఇతర ప్రతినిధులపై అతడు ప్రసరింపగల ప్రభావం పైనే సమితిలో రష్యా పలుకుబడి ఆధారపడివుంటుంది.

రష్యాపై దట్టమైన "ఉక్కుతెర" వున్నప్పుడు— అంటే మార్షల్ స్టాలిన్ హయాంలోను, ఆ తర్వాత కొద్దికాలం వరకు— సమితిలో రష్యన్ ప్రతినిధి పరిస్థితి చాలా క్లిష్టంగా వుండేది. అప్పట్లో రష్యన్ ప్రతినిధిని మిగతా ప్రతినిధులు ఒక "పెద్దపులి"ని చూచినట్టు చూచేవారు. దానికి తగ్గట్టు ఆ రోజులలో సమితిలో రష్యాకు ప్రాతినిధ్యం వహించిన మోలటోవ్, విషిన్‌స్కీ, గ్రోమికో ప్రభృతులుకూడా అంత కటువుగాను వ్యవహరించేవారు. అయితే, అప్పటి రష్యన్ విధానానికి అది సరిపోయేది.

ఇటీవల రష్యన్ విధానాలలో వచ్చిన సారళ్యానికి అనుగుణంగానే సమితిలోని దాని ప్రతినిధులు కూడా వ్యవహరిస్తున్నారు. అలాంటి వారినే నియమించడం జరుగుతున్నది కూడా.

ఇటీవల కాశ్మీర్ సమస్యపై సమితిలో అడుగడుగునా ఇండియాకు అండగా నిలబడుతున్న రష్యన్ ప్రతినిధి నికొలయ్ త్రోఫిమొవిచ్ ఫెడరెంకో చాలా కాలంగా చైనాలో పనిచేసినా, ఇండియాలో ఎప్పుడూ వుండకపోయినా, ఆయన భారత మిత్రుడే.

ఇండియా పట్ల రష్యా అనుసరిస్తున్న మిత్రత్వ వైఖరికి అనుగుణంగానే కాక, చైనాలో చాలా కాలం పనిచేసినందువల్ల ఆ దేశం దురాక్రమణతత్వం, విస్తరణవాంఛలను ఆయన బాగా ఆకళింపు చేసుకున్నందువల్లనే వ్యక్తిగతంగా కూడా ఆయన ఇండియాపట్ల అత్యంత సుహృద్భావ పూర్వకవైఖరిని అవలంబిస్తున్నారని చెప్పవచ్చు. కాశ్మీర్ సమస్యపై ఇండియాకు ఆమోదయోగ్యంకాని ఏ తీర్మానాన్ని అయినా భద్రతా సంఘంలో తాను "వీటో" చేయగలనని ఆయన ఈ రెండు నెలలోను కనీసం నాలుగు సార్లు అయిన పాశ్చాత్యరాష్ట్రాలను హెచ్చరించారు.

శ్రీ ఫెడరెంకో 1912 లో జన్మించారు. మాస్కోలోని ప్రాచ్యభాషల అధ్యయన సంస్థలో 1939 లో ఆయన పట్టభద్రుడైనారు. చైనీస్, జాపనీస్, ఇంగ్లీషు భాషలను ఆయన క్షుణ్ణంగా మాట్లాడగలరు; వ్రాయగలరు, తత్వశాస్త్రంలో "డాక్టరేట్" పొందిన ఈయన తూర్పు ఆసియా వ్యవహారాలపై సోవియెట్ నిపుణుడని చెప్పవచ్చు.

1950 లో పెకింగ్‌లోని సోవియెట్ రాయబార కార్యాలయంలో సలహాదారుగాను, ఆ తర్వాత రష్యన్ విదేశాంగశాఖలో తూర్పు ఆసియా వ్యవహారాల అధిపతిగాను పనిచేసిన పిమ్మట 1955 లో రష్యన్ విదేశాంగ ఉపమంత్రి అయినారు. ఆ తర్వాత ఆయన జపాన్‌లో రష్యన్ రాయబారి పదవిని స్వీకరించారు. జపాన్‌లో రాయబారిగా వుండగానే ఆయన సమితిలో రష్యా శాశ్వత ప్రతినిధిగా నియమింపబడ్డారు.

శ్రీ ఫెడరెంకో మర్యాదగా, మధురంగా మాట్లాడతారని పేరుపొందారు. ఆయన వయస్సు 53 సంవత్సరాలు.

—టి

పాకిస్తాన్‌చే మరి 26 సార్లు యుద్ధవిరమణ ఉల్లంఘన

న్యూయార్క్, నవంబర్ 3— ఇండో-పాక్ సరిహద్దులోని వివిధ రంగాలలో పాకిస్తాన్ మరి 26 సార్లు యుద్ధవిరమణను ఉల్లంఘించినదని ఇండియా సమితికి ఫిర్యాదు చేస్తూ లేఖ పంపింది. ఈ లేఖను భద్రతా సంఘం డాక్యుమెంటుగా మొన్న ఉదయం ఇక్కడ ప్రకటించారు.

తమిళ వేదంగా చెల్లుతున్న

"తిరుక్కుఱళ్"

ప్రాచీన భారత కవులలో పెక్కుమంది విషయంలో వలె, తిరుక్కుఱళ్ రచయితను గురించి మనకు దాదాపు ఏమీ తెలియదు. ఆయనపేరేమిటి? "తిరువళ్ళువర్"గా ప్రసిద్ధి కెక్కినా, అది ఆయన నిజనామధేయంకాదు. ఆయన పూర్వేమిటి? "మద్రాసులోని మైలాపూర్" అని కొందరి మతం, "కాదు, మదురై" అని మరి కొందరివాదం, ఆయన ఏ కాలం వాడు? క్రీస్తుకు పూర్వం రెండు, మూడు శతాబ్దాల నుంచి, క్రీస్తు తర్వాత రెండో, పది శతాబ్దాలవరకు ప్రసిద్ధ పరిశోధకులైనవారేబహుక్కుడు ఒక్కొక్క నిర్ణయం చేశారు.

కవి పేరే తెలియనప్పుడు ఆయన తల్లిదండ్రుల పేర్లు, అలుదిద్దల పేర్లు తెలియవని ప్రత్యేకించి చెప్పనక్కరులేదు. కాగా, తిరువళ్ళువర్ మతం విషయమై, కులం విషయమై తిరిగి అన్నీ వివాదాలే, చైనులు ఆయన తమవాడంటారు; జైనులు తమ జైనుడంటారు. ఇంత గట్టిగా కాకపోయినా, వైష్ణవులు ఆయన తమ వైష్ణవుడే కావచ్చు నంటారు. తిరువళ్ళువర్ భావాలు ఏ మతక్రీస్తుబోధనలకు చేరువుగా వున్నందున క్రిష్టియన్ మిషనరీలు "మతం ఏదైనా ఆయన మావాడే" అనడంకద్దు. పరిశోధకులలో పెచ్చుమంది తీర్మానంమాత్రం ఆయన జైనమతస్థుడని. రాజాజీ దీన్ని కొట్టిపారవేసి "తిరువళ్ళువర్ అన్ని మతాలకు అతీతుడైన మహనీయవ్యక్తి" అని ఉద్ఘాటిస్తున్నారు.

"వళ్ళువనే" అనే మాటకున్న నానార్థాలలో ఒకటి "పలచమము" అని. దీన్నిబట్టి ఆయన పంచమజాతికి చెందినవాడని అనుకోవాలా? అయితే, ఆయనకు అపారమైన పాండిత్యం ఎలా అబ్బింది? సంస్కృతి ఎలా నిక్షిప్తమైంది? "నాయనార్" (ప్రాజ్ఞనీయుడు) "నాన్‌దుగనార్" (నలువ), "దేవర్" (దైవం) మొదలైన ప్రశంసనను ఆయన ఏ విధంగా అందుకోగలిగాడు? "కులాన్ని బట్టే తెలివితేటలు, కులాన్నేబట్టే విద్యాబుద్ధులు" అనే విశ్వాసమే ఇట్టి ప్రశ్నలన్నింటికీ కారణం. ప్రతిభావంతులవలె పరమ మూర్ఖులు సయితం ఏ కులంలోనైనా వుంటారు. ఆయన ఏ కులంవాడైనా, తిరువళ్ళువర్ మహాప్రతిభావంతుడని మనం సరిపెట్టుకు పోవచ్చు.

మన వేమన వాడిన ఆటవెలదికి నాలుగు పాదాలుకాగా, తిరువళ్ళువర్ వాడిన "కుఱళ్"కు రెండే పాదాలు. "కుఱళ" ఛందస్సును వాడినందునే ఆయన కావ్యానికి "తిరుక్కుఱళ్" అని పేరు వచ్చింది కాబోలు.

వేమన తన పద్యాలను వర్గాల కింద విభజించలేదు; ఆయన పద్యాలను సంకలనం చేసినవారు ప్రస్తుతం కానవచ్చే వర్గీకరణను ప్రవేశపెట్టారు. కాని, తిరువళ్ళువర్ ధర్మార్థకామమోక్షాలు నాలుగింటిలో చివరిదాన్ని (మోక్షాన్ని) విడిచిపెట్టి, మిగిలిన మూడింటిని గురించి మూడు వేర్వేరు శీర్షికల కింద తన రచన కొనసాగించాడు.

ప్రాచీన తమిళ కావ్యాలన్నింటిలో అత్యుత్తమైనది తిరుక్కుఱళ్. ప్రపంచ ప్రసిద్ధిపొందిన బహుకొద్ది భారతీయ కావ్యాలలో అదొకటి. జి.యు. పోప్, వి. వి. ఎస్. అయ్యర్, హెచ్.ఎ. పోప్లే, రాజాజీ ప్రభృతులెందరో దాన్నిఇంగ్లీషులోకి అనువదించారు.

అల్పాక్షరాలలో అనల్పార్థాన్ని పొదగడం ఉత్తమ కావ్య లక్షణమని మన సోమనాథ కవి చెప్పాడు. ఈ లక్షణం తిరుక్కుఱళ్‌లో విశేషంగా వున్నది. ఒకమాట తీసి, మరొక మాట జొప్పించడానికి వీలులేనంత బిగితో, దిగితో దాని రచన కొనసాగింది. ప్రతి గీతం ఒక వజ్రపుకనక. పరిశీలించినకొద్దీ దానిలో కొత్త కొత్త రంగులు, వెలుగులు కనబడుతూవుంటాయి.

తిరువళ్ళువర్ చెప్పిన ధర్మాలు అన్నికులాలకు, అన్ని సంఘాలకు బోధార్హమైన శాశ్వత ధర్మాలు: మానవతకు వట్టాభిషేకం చేసే ధర్మాలు. ఆయన వివరించిన అర్థశాస్త్రం (రాజనీతి) ఏ కుటిల పద్ధతులను అనుసరించినాసరే, ప్రాపంచిక వ్యవహారాలలో విజయాన్ని సాధించాలని బోధించేదికాదు; నైతికపు విలువలను ప్రాధాన్యమిచ్చేది: నైతిక పతనంతో కూడిన ప్రపంచాధిపత్యమైనా నిష్ప్రయోజనమైనదని హెచ్చరించేది. కాగా, అయన నీతి శృంగారం చూరికి పోలేదు. పవిత్రమైన ప్రేమనే కీర్తించాడు, ఏకపత్నీవ్రతాన్ని శ్లాఘించాడు; పరస్పరానురాగంతో కూడిన గార్హస్థ్య జీవితాన్ని మించిన స్వర్గసుఖాలు లేవని ప్రబోధించాడు.

మన వేమన పద్యాలను అన్య భాషలోకి అనువదించి, వాటి అందచందాలను కాపాడ్డం అసాధ్య విషయంకాదా? తిరుక్కుఱళ్ విషయంలోకూడా ఇది నిజం. అయినా, ఇప్పటికి వచ్చిన ఇంగ్లీషు అనువాదాలలో రాజాజీ చేసినట్టిది మూలానికి చాలా చేరువగా వున్నదని ప్రతీతి.

కొన్ని సంవత్సరాల క్రితం దాని ప్రథమ ముద్రణ వెలువడింది. చాలా చప్పుడులో, మార్పులతో భారతీయ విద్యాభవన్‌వారు ఇప్పుడు దాని రెండవముద్రణ వెలువరించారు. రాజాజీకి తమిళం, ఇంగ్లీషు భాషలపై సమానాధికారం వున్నది. పైగా, ఆయన అపారమైన లోకానుభవం వున్నవారు. అందువల్ల సహజంగానే ఆయన తిరుక్కుఱళ్ అనువాదాన్ని ఉత్తమంగా చేసివుండవచ్చు.

KURAL by C Rajagopalachari. Published by Bharatiya Vidya Bhavan, Bombay-7. Price Rs. 2.50.

జనవాక్యం

జిన్నా పేరుతో వున్న టవర్‌ను అబ్దుల్ హమీద్ మీనార్‌గా మార్చవలెనని సూచన

ద్విజాతి సిద్ధాంతం ఆశయంగా స్వీకరించి భారతదేశ విభజనకు మూల కారకుడై, స్వాతంత్ర్య ప్రాప్తినుంచి భారతదేశాన్ని కబళించడానికి ప్రయత్నిస్తూ నేటి మన సరిహద్దులలో జరుగుతున్న దురంతరాలకు మూల కారకుడైన జిన్నాపేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రధాన నగరమయిన గుంటూరు ప్రధాన కేంద్రంలో టవర్ వుండడం స్వతంత్ర భారత పౌరులకు అవమానం. మనకు ఆగర్భ శత్రుదేశంగా వున్న పాకిస్తాన్ పిత జిన్నా పేరును మన దేశంలో చిరస్థాయిగా నిలువడానికి అవకాశం కల్పించడం మన మధ్య వుండడం కంటే పేరే అవమానం లేదు.

కనుక, గుంటూరులో జిన్నా పేరుతో వున్న టవర్‌ను, పాకిస్తాన్‌తో ఏర్పడిన పోరులో అవక్ర పరాక్రమం ప్రదర్శించి పాకిస్తాన్ పాటన్ టాంకులను ధ్వంసంచేసి అసువులు బాసిన అమరవీరుడు అబ్దుల్ హమీద్ పేరున మార్చవలసినదిగా, అందుకు ప్రతి పౌరుడు తగు కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

బి. సుబ్బుసింగ్,
గుంటూరు-1.

* * *

అభినందనలు

దేశం ఎదుర్కొంటున్న ఆత్యయిక పరిస్థితులలోను, పాకిస్తాన్ దురాక్రమణ సందర్భంగా మన వీర సైనికుల అజేయశౌర్య సాహస పరాక్రమాల గాథలు వివరించడమెగాక ప్రజలలో ఒక నూతన చైతన్యం కలిగించడంలోను, ప్రభుత్వం ప్రజలమధ్య సదవగాహనంలోను, నిర్మాణ రంగంలోను దేశ పరిరక్షణా కర్తవ్యతా సమన్వయపూర్వక శక్తిని ప్రేరేపించడంలోను, ప్రజలను ఉత్తేజపరచి ఎప్పటి సంఘటనల నప్పుడు వివరిస్తూ ప్రభుత్వ బాధ్యతలను, ప్రజాకర్తవ్యాలను హెచ్చరిస్తూ ఈ సమయంలో "ఆంధ్రజ్యోతి"

దక్షిణ భారత హిందీప్రచార సభ:

ఆగస్టు మధ్యమ పరీక్షా ఫలితాలు

మద్రాసు, నవంబర్ 3 —

దక్షిణ భారత హిందీప్రచార సభ (మద్రాసు) వారు 1965 ఆగస్టులో నిర్వహించిన మధ్యమపరీక్షలో దిగువ రిజిష్టర్ నంబర్లుగల అభ్యర్థులు (ఆంధ్రప్రాంతం) ఉత్తీర్ణులైనారు.

సెకండ్‌క్లాస్ : 6939 75 84 88.
7004 05 77 163 65 68 82 85 207
209 45 75 84 305 06 373 98 413 14
15 75 86 502 43 62 72 76 630 92 795
833 44 46 54 70 73 74 80 84 924 25
5 69.
8039 51 60 75 100 01 214 17 19
49 90 441 52 80 554 76 618 33 34 92
76 26 84 85 87 93 802 26 63 903 27
38 59.
9025 30 49 106 32 62 80 83 84
86 93 నుంచి 98 210 67 70 81 352 67
74 86 92 451 54 56 77 81 505 72 613
16 27 45 57 69 73 90 96 706 13 22
46 94 876 81 85 944 53 85
10101 07 11 50 85 239 41 57 60
76 93 366 75 77 78 85 86 96 400
02 20 30 41 42 43 45 46 524 651 52
56 705 06 51 71 78 801 960 85 93
11001 31 35 99 113 14 33 79 95
248 52 57 90 302 412 39 49 81 97
507 12 17 688 93 712 23 33 34 36 37
38 40 41 44 50 58 63 78 86 895 926
30 34 50 53 88 90 93 నుంచి 97
12009 42 76 93 101 16 47 292 326
34 38 46 423 79 94 502 13 27 35 38
54 62 84 89 94 95 633 712 32 72 85
89 91 93 96 98 966 86 88 నుంచి 92
96.
13013 17 18 28 36 216 522 647
55 93 746 52 57 821 30
14045 75 76 126

సెకండ్‌క్లాస్ : 6964 66 70 71 76
80 82 83 84 87 నుంచి 90 94 95 97
99.
6701 02 03 05 06 10 11 13 15 16
17 22 నుంచి 31 37 40 నుంచి 47 49
56 59 62 64 67 70 71 76 77 79 82
88 85 87 89 90 93 95 97 99.
7001 02 03 06 08 16 నుంచి 23 25
27 29 31 35 37 38 42 నుంచి 46 48 50
నుంచి 53 55 56 58 61 64 66 67 68 70
71 72 74 75 78 నుంచి 83 88 89 93 95
97.
7100 03 04 05 08 09 10 12 15 16
18 32 33 37 38 42 43 44 49 50 54 54
55 60 62 64 67 69 70 73 74 76 77 79
80 83 84 90 92 నుంచి 98.
7201 02 03 05 06 08 నుంచి 19 22
24 29 32 34 36 37 38 40 నుంచి 43 46
48 నుంచి 51 58 63 64 67 నుంచి 72 74
76 77 78 80 82 85 86 88 89 90 92 93
96 97 99.
7300 01 02 07 08 09 23 29 31 33
నుంచి 40 43 45 49 51 నుంచి 54 57 60
62 69 65 67 69 71 75 76 77 79 నుంచి
82 84 87 88 89 91 92 93 97.
7400 నుంచి 05 07 10 18 నుంచి 23
26 30 నుంచి 34 36 38 39 42 43 44 46
48 55 56 58 60 61 63 66 నుంచి 70 72
73 79 81 84 85 88 90 నుంచి 93 96
97 98.
7501 03 09 13 14 17 19 21 నుంచి
24 26 27 28 30 31 33 34 35 37 నుంచి
42 44 నుంచి 48 50 నుంచి 61 63 65
నుంచి 68 71 73 75 78 80 82 84 88
నుంచి 94 96 97 99.
7600 నుంచి 04 06 07 08 10 12 13
16 నుంచి 25 27 29 31 నుంచి 34 38 39
41 47 48 50 51 52 57 59 60 62 నుంచి
67 69 71 72 78 83 89 90 91 95 96.
7703 05 07 నుంచి 11 13 18 నుంచి
23 24 26 27 29 32 34 35 39 40 41 43
45 నుంచి 48 52 53 54 57 నుంచి 63 65
68 67 70 73 75 77 79 80 81 83 85 89
నుంచి 92 96.
7800 02 04 06 09 నుంచి 12 14 15
16 19 22 24 26 28 29 30 35 నుంచి 42
46 50 నుంచి 58 58 63 66 68 69 71 76
77 79 81 83 86 87 88 90 92 94 96
98 99.
7900 01 02 07 10 11 13 18 27 33
38 40 43 45 48 49 50 53 55 నుంచి 58
65 70 71 74 77 82 83 84 86 87 88
89 92 93 95 97.
8003 06 11 12 13 14 16 17 18 19
24 26 29 33 నుంచి 38 42 44 48 52
55 56 57 61 63 65 67 69 70 73 74
77 78 81 82 83 86 87 88 94 98.
8103 13 16 18 19 25 30 31 33 34
37 38 47 48 54 55 58 58 62 65 66
70 74 76 77 79 80 85 86 97.
8203 05 07 08 11 12 13 18 22 23
24 25 28 31 39 40 41 44 52 55 57 60
66 67 68 70 71 74 75 82 84 87 88 89 95
8302 04 13 14 17 21 నుంచి 25 30
36 37 42 44 46 49 51 53 54 55 57
60 62 64 67 71 76 79 81 86 87 88 90
92 96 నుంచి 99.
8403 నుంచి 07 13 15 17 20 22 23
25 26 27 29 31 33 నుంచి 40 42 43
45 48 నుంచి 51 53 నుంచి 59 62 65
నుంచి 71 73 74 81 82 84 85 86 88
నుంచి 91 93 94 96 నుంచి 99
8501 03 04 05 07 నుంచి 11 17 18
23 24 25 27 29 30 60 63 66 నుంచి 69
72 74 75 77 79 82 83 85 86 88 93
95 96
8600 03 09 10 12 14 15 16 20 22
25 26 31 32 35 36 38 39 43 52 53
54 61 64 65 66 77 79 81 93
8700 నుంచి 05 07 10 14 15 19 23
27 29 33 36 38 41 నుంచి 50 54 నుంచి
63 65 67 68 69 71 72 73 76 80 నుంచి
84 86 88 90 91 92 94 95 98
8803 నుంచి 08 16 20 21 23 25 34
36 39 నుంచి 42 46 53 54 55 64 66 72
78 83 నుంచి 86 89 91 94 96 97 98
8902 04 05 06 08 09 11 15 16 17
18 20 21 22 25 26 28 29 31 32 33 38
నుంచి 41 43 44 46 48 49 50 51 53 54
56 65 67 68 69 71 72 73 75 76 80 88
89 92 93 94 97 98
9002 03 04 09 10 13 15 16 20 22
23 24 26 27 31 32 33 35 నుంచి 43 45
46 48 50 51 52 53 57 60 64 70 నుంచి
77 79 నుంచి 86 88 89 96 97 99
9102 03 04 08 10 12 14నుంచి17 20
23 నుంచి 28 30 33 34 36 38 39 44 46
49 51 నుంచి 54 56 57 59 60 61 63 64
65 67 నుంచి 70 74 77 79 81 82 91
92 99
9200 నుంచి 04 13 14 15 17 18 20
22 25 26 27 29 30 32 నుంచి 35 37 50
నుంచి 55 58 65 66 71 72 74 78 80
82 86 88 89 90 93 94 95 97 98
9300 02 04 05 08 నుంచి 11 16 20
నుంచి 24 26 27 29 నుంచి 33 36 37 38
41 నుంచి 45 48 నుంచి 51 59 60 64 66
70 71 72 75 నుంచి 78 80 82 83 85
87 89 91 96 నుంచి 99
9400 నుంచి 03 05 06 09 10 11 13
నుంచి 18 20 24 25 27 నుంచి 35 37 40
నుంచి 46 48 50 53 55 57 నుంచి 61 63
65 69 71 72 74 75 76 78 79 80 82 83
84 87 88 91 92 94 96 97 98
9500 01 02 04 07 నుంచి 15 17 18
20 24 25 29 30 31 33 34 39 40 42 43
47 50 51 54 57 59 63 64 65 71 76 77
80 82 83 85 89 90 92 96 97
9600 02 04 06 11 17 18 21 22 24
26 29 31 32 35 38 నుంచి 41 43 44 48
49 50 55 59 62 64 నుంచి 67 74 76 82
86 91 92 94 98 99
9700 01 03 07 నుంచి 12 15 16 17
21 24 25 27 30 32 33 41నుంచి44 46 48
50 51 52 56 58 63 66 నుంచి 69 72 74
76 77 79 80 82 84 85 87 90 91 92 95
9801 02 03 05 06 09 నుంచి 12 16
నుంచి 26 28 నుంచి 31 34 నుంచి 41 44
45 46 48 49 50 52 53 58 65 68 70
నుంచి 75 77 80 82 83 86 87 89 నుంచి
93 95 96 97
9900 02 05 06 07 12 13 14 19
నుంచి 30 32 33 35 39 40 42 43 45
నుంచి 49 51 52 54 59 60 61 63 68 69
71 75 77 83 86 నుంచి 93 95 నుంచి 99
10000 01 02 07 10 11 14 15 16
21 22 27 29 31 నుంచి 35 37 నుంచి
42 45 46 47 51 52 54 55 56 58 59
60 64 66 69 70 71 73 నుంచి 76 78
79 81 నుంచి 85 87 నుంచి 90 93 94
95 97 99
10100 02 03 05 06 08 10 12 16
19 20 21 24 25 26 28 30 32 33 34
35 37 40 41 42 46 51 56 57 61 63
65 66 67 71 72 74 నుంచి 79 84 86
88 89 91 92 93 94 97 98 99
10205 06 07 09 10 16 17 18 19
27 32 33 36 42 44 45 52 56 53 57
61 64 65 66 67 71 72 73 75 82 85
87 90 91 92 94 96
10302 03 07 10 11 13 14 28 నుంచి
32 40 44 47 48 49 51 నుంచి 55 57
నుంచి 61 63 64 65 67 నుంచి 74 79
81 నుంచి 84 87 88 89 91 93 95 97
10403 05 06 09 14 15 17 18 19
21 నుంచి 23 28 29 31 33 34 36 38 37
44 47 50 51 52 55 56 57 60 62 నుంచి
70 76 79 82 నుంచి 85 88 91 93 94
95 98
10501 05 07 08 11 14 నుంచి 17
19 నుంచి 22 25 నుంచి 28 30 33 35
36 37 40 41 43 నుంచి 46 48 నుంచి 53
55 57 60 61 62 65 66 74 75 80 82 83
84 86 89 91 94 95 96 98
10601 04 06 07 08 10 11 13 14
15 18 19 25 27 28 29 31 33 35 39
42 48 49 50 53 54 57 58 60 నుంచి 65
68 69 70 72 నుంచి 75 78 79 80 84 87
94 95 98 99
10702 03 04 13 17 నుంచి 21 30 32
37 39 42 45 46 48 49 50 53 55 57
58 60 61 62 65 66 69 72 73 75 76 81
నుంచి 91 94 నుంచి 98.
10800 06 14 19 21 22 24 25 27 30
31 33 34 37 38 39 41 నుంచి 45 48 50
51 58 67 69 70 71 78 79 80 82 87 90
95 96 97.
10901 02 05 06 07 09 14 18 19 21
25 26 30 40 44 నుంచి 47 49 50 51 54
59 61 63 67 68 70 72 73 75 నుంచి 78
81 86 నుంచి 89 95 నుంచి 99.
11004 05 06 14 15 16 19 20 21 23
25 27 నుంచి 30 32 33 34 36 నుంచి 42
46 48 52 53 54 56 57 58 61 68 80 84
88 89 90 93 94 95 97 98
11100 01 02 03 నుంచి 11 16 18 20
21 22 24 26 29 నుంచి 32 34 35 37
నుంచి 43 45 నుంచి 48 50 51 54 56 61
64 68 72 74 75 77 83 85 నుంచి 90 92
96 99
11203 05 07 నుంచి 11 15 17 18 19
22 25 నుంచి 28 30 34 36 37 38 46 47
49 54 55 56 58 61 62 63 65 68 నుంచి
71 79 80 84 87 88 92 96 99
11301 06 10 11 13 నుంచి 18 20 23
27 30 31 35 36 37 40 41 45 నుంచి 49
53 56 58 నుంచి 61 64 72 74 75 78 83
84 87 89 93 94 97 99
11405 08 11 15 18 19 20 29 30 32
33 40 41 43 నుంచి 46 51 52 55 56 59
65 72 73 76 77 78 83 85 నుంచి 93 98
99
11500 నుంచి 06 08 నుంచి 11 13 14
16 21 23 నుంచి 30 32 33 34 36 నుంచి
49 51 55 59 60 61 63 66 67 70 నుంచి
73 7576 77 80 84 97
11602 03 06 08 09 12 14 నుంచి 20
22 23 24 26 29 31 నుంచి 35 38 39 40
42 46 నుంచి 53 57 58 59 61 62 63 67
70 72 77 79 83 85 86 91 92 94 నుంచి
97
11703 నుంచి 08 10 11 13 నుంచి 22
27 28 30 31 32 35 38 42 43 49 51 54
55 56 59 62 65 67 నుంచి 72 74 75 77
79 నుంచి 82 84 85 89 92 నుంచి 96
98 99
11802 04 05 06 09 నుంచి 13 15
నుంచి 21 23 26 నుంచి 31 33 నుంచి 36
40 42 43 49 50 52 నుంచి 57 61 63
64 67 69 70 72 81 83 నుంచి 89 91 92
93 96 98
11900 06 07 12 14 19 22 24 27 28
31 32 38 నుంచి 44 48 49 52 55 57
నుంచి 60 62 68 71 72 74 నుంచి 81 83
84 85 89
12000 03 04 08 11 12 14 16 18
నుంచి 22 24 25 27 30 33 49 62 66
69 71 72 73 84 85 87 88 91 95 97 98
12102 04 నుంచి 07 10 13 15 20 21
23 25 27 28 30 31 33 42 45 48 58 63
65 66 67 70 71 72 75 76 78 81 83
87 89 90 91 92 93 94 96 97 98
12203 05 06 07 10 13 14 17 35 38
40 41 42 45 48 49 50 56 61 63 65 66
68 నుంచి 77 79 80 87 89 91 95 97.
12301 04 నుంచి 07 09 13 16 18 19
20 22 24 25 28 30 33 36 37 40 41 42
45 48 51 53 నుంచి 59 61 62 65 67 68
70 72 73 76 77 81 82 85 86 89 91
93 96 98
12400 01 06 03 09 12 16 17 20
21 24 25 27 29 31 31 36 37 38 40
నుంచి 44 46 47 49 50 52 నుంచి 58 60
నుంచి 65 68 నుంచి 72 74 నుంచి 77 82
83 86 87 89 90 92 93 95 నుంచి 99
12501 03 నుంచి 07 10 11 12 14
16 నుంచి 19 21 22 23 27 29 31 32 34
36 37 41 42 45 47 48 49 52 53 56
నుంచి 61 63 72 78 80 83 90 91 96
12600 01 03 06 08 10 12 13 16
17 18 20 23 25 26 27 30 నుంచి 33
37 39 నుంచి 43 45 50 51 54 నుంచి 57
60 65 68 69 71 73 74 76 78 80 81
83 87 88 89 92 94
12703 05 07 08 17 33 38 40 41 43
46 నుంచి 51 53 56 58 నుంచి 62 64 66
67 68 73 నుంచి 84 86 87 88 90 92 94
95 97 99
12800 03 05 09 నుంచి 17 20 నుంచి
26 29 31 33 35 36 38 40 45 64
12923 24 25 43 45 46 48 50 52 53
54 56 58 నుంచి 65 67 నుంచి 70 72 73
84 87 94 95 98 99
13001 03 04 05 08 10 15 20 22 23
25 29 నుంచి 33 35 38 40 53 62 64 68
81 82 85 87 89 90 92 93 94 96
13105 10 11 17 18 19 23 24 25 32
నుంచి 36 38 39 40 42 43 46 47 43 57
56 నుంచి 63 68 69 71 నుంచి 74 76 78
79 87 నుంచి 90 92 95 97 98 99
13200 నుంచి 03 07 09 12 15 18 29
30 35 37 41 43 47 48 49 51 52 55 56
62 70 71 72 75 81 82 84 92 93 94
95 99
13300 01 03 04 07 13 14 15 16 18
20 21 23 25 నుంచి 33 37 40 42 44 47
నుంచి 52 67 69 71 72 78 79
13400 26 29 34 35 37 40 42 46 51
55 56 64 66 67 71 72 73 74 82 86 87
91 93
13501 03 నుంచి 09 14 15 18 19 20
23 24 27 29 30 31 33 34 35 36 46 47
43 49 51 52 53 56 57 60 61 71
13601 11 12 13 15 16 20 22 29
నుంచి 33 36 39 40 43 52 53 54 60 63
63 69 70 72 73 78 నుంచి 83 87 88 90
92 93
13702 04 05 07 10 నుంచి 13 18 21
22 23 26 29 30 32 33 35 36 38 41 42
45 47 51 60 61 62 65 66 70 71 76 86
87 88 90 91 92
13801 06 07 08 11 16 22 23 25 29
31 నుంచి 34 43 47 48 53 నుంచి 62 64
68 72 76 78 81 85 87 88 90 91 92 95
99
13900 01 04 05 06 10 11 13 నుంచి
16 18 20 21 22 26 28 29 31 33 నుంచి
39 42 44 45 46 49 నుంచి 52 54 నుంచి
64 66 68 69 71 73 80 83 90 92 94 96
14011 23 24 25 27 30 31 32 35
37 39 40 41 48 51 52 54 58 63 64
77 78 90 91
14104 06 నుంచి 09 11 నుంచి 15 17
19 21 23 24 27 29 33 46 49 54 61
నుంచి 66 69 74 86 89 90 99
14202 07 12 13 15 17 18 22 25
28 29 30 31

ఏజంట్లు కావలెను

ఈ దిగువపోట్ల మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను ధరావతు కట్టి తమ స్వంత బాధ్యతపైవిక్రయించుటకు ఏజంటుకావలెను.

బిక్కనూరు, బాన్సువాడ (తూ॥ గో॥ జిల్లా)

సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రజ్యోతి."



ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థుల సమావేశంలో కాశ్మీర్ గవర్నర్ కరణ్‌సింగ్ ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

పెద్దనగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్

జనవరి నుంచి ప్రారంభంకాగలదని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ. నవంబరు 2 —

పది లక్షలకు పైగా జనాభాగల పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టడానికి జనవరి ఒకటవ తేదీని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిర్ణయించారు.

వచ్చే సంవత్సరం మే మొదటి తేదీనాటికి లక్షకు పైగా జనాభాగల పట్టణాలన్నింటిలోను రేషనింగ్ అమలుపరుస్తారని ఆయన పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

నగరాలలో రేషనింగ్ ప్రవేశపెట్టడం తప్పనిసరి అయిందని అన్నారు. పి. ఎల్. 480 పథకంకింద ఆహార పదార్థాల సరఫరా వల్లకూడా రేషనింగ్ ప్రవేశపెట్టడంలో మార్పు ఉండదని అన్నారు.

చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టిన ఆరు వారాలకు అవసరమైన ప్రారంభ నిల్వలను రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చుకొనడంపై రేషనింగ్ ప్రవేశపెట్టే తేదీల నిర్ణయం ఆధారపడి ఉంటుందన్నారు.

నిర్ణయించిన విధంగా రేషనింగ్‌ను ప్రవేశపెట్టడానికి అవసరమైన నిల్వలను సమకూర్చుకోవడానికి రాష్ట్రప్రభుత్వాలు చర్యలు తీసుకొంటున్నాయని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

దిగుమతులలోగల అనిశ్చిత పరిస్థితివల్ల, దేశం ఎదుర్కొంటున్న అత్యవసరపరిస్థితి దృష్ట్యా ఎక్కువగా దేశంలో ధాన్యసేకరణ చేయవలసిన అవసరాన్ని రాష్ట్రాలకు కేంద్రం నచ్చచెప్పిందన్నారు.

ధాన్య సేకరణను రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్పత్తిదారులవద్ద నుంచిగాని, మిల్లర్లపైనా, వ్యాపారస్థులపైనా లెవీ విధించడంద్వారాగాని రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తాయన్నారు.

వారానికి ఒకపూట భోజనం మానివేయవలసిందిగా ప్రధాని చేసిన విజ్ఞప్తిని ప్రజలు మన్నించగలరన్న ఆశాభావాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం వ్యక్తపరచారు.

రాబోయే గడ్డు సంవత్సరాన్ని ధైర్యంతో ధైర్యంగా ఎదుర్కొనవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తిచేశారు.

వ్యవసాయ కార్యక్రమాలకు 268 కోట్లు కేటాయింపు

1966-67 సంవత్సరంలో వ్యవసాయ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వాలకు 268 కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు.

తక్కువ కాలంలో పూర్తిఅయే చిన్న తరహా నీటివనరుల పథకాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.

అదనపు పంటలకు నీటిసరఫరా

ఇంతవరకు ఒకే పంట పండించే భూములకు రెండుగాని, అంతకన్నా ఎక్కువ పంటలు పండించడానికి సాధ్యమైనంత ఎక్కువగా నీటిని సరఫరా చేయడానికి పథకాలు ఏర్పాటయినాయి. ఇందువల్ల సుమారు 30 లక్షల ఎకరాలలో అదనంగా రాబి, వేసవి పంటలు పండించడం జరుగుతుందన్నారు.

కరీఫ్ పంటలో పది లక్షల టన్నుల తగ్గుదల కన్పడుతున్నది. రాబీ పంటలో కూడా తగ్గుదల ఉంది. దిగుమతుల పరిస్థితి కూడా కొంత అనిశ్చితంగానే ఉంది. అందువల్ల దేశంలో ఆహార ధాన్యాలను ఎక్కువగా సేకరించడం లభ్యమైన ఆహార ధాన్యాలను రేషనింగ్‌ద్వారా సక్రమంగా పంపిణీచేయడం ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు.

అక్టోబర్‌లో పరిస్థితి మెరుగుదల

అక్టోబర్‌నుంచి బియ్యం, గోధుమలు మార్కెట్‌లోకి రావడం మెరుగు అయిందన్నారు. మార్కెట్‌లోకి ఇవి బాగా రావడం వల్ల ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయన్నారు.

అమెరికాకు ప్రస్తుతంలో ప్రతినిధివర్గాన్ని తన మంత్రిత్వ శాఖ పంపే ప్రసక్తి లేదన్నారు.

"రైసుమిల్లుల జాతీయం చేయడంలేదు"

రైసుమిల్లు ను జాతీయంచేసే యోచన ప్రభుత్వానికి లేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. భారీయెత్తున రైసుమిల్లులను జాతీయంచేయడానికి మారుగా కొత్త రైసుమిల్లులను ఏర్పాటు చేసికోవచ్చునన్నారు.

ప్రభుత్వ ఆహార ధాన్యాల వాణిజ్యసంస్థ కార్యకలాపాలను క్రమంగా విస్తరింపచేయాలన్నారు.

బియ్యం దిగుమతికి మారుగా ఎరువుల దిగుమతి వాంఛనీయ మన్నారు. పి. ఎల్. 480 పథకంకింద గోధుమల దిగుమతులు ఆధారపడి ఉంటాయన్నారు.

ఎరువుల పరిస్థితి

1966-67 వ సంవత్సరంలో దేశానికి కావలసిన రసాయనిక ఎరువులలో పది లక్షల టన్నులు రైస్రోజన్ కావలసి ఉంటుందని, ఇందులో 3.5 లక్షల టన్నులు దేశంలో ఉత్పత్తి కాగలదని అంచనా వేసినట్టు ఆయన చెప్పారు.

6.5 లక్ష టన్నులపు కావలసిన విదేశ మారకం కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖను తాను వత్తిడిచేయగలనని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

వచ్చే వారం రాజధానికి రానున్న ముఖ్యమంత్రులలో ఆహార విధానంపై చర్చించాలన్న యోచన తనకు లేదన్నారు.

ముఖ్య మంత్రుల ప్రాంతీయ సమావేశాలను ఏర్పాటు చేయవచ్చు.

తుంగభద్ర రిజర్వాయర్‌లో లభించేగల నీరు

భోగట్టాను అందజేయాలని ఇంజనీర్లకు ఆదేశం

బెంగుళూరు, నవంబర్ 3 — కృష్ణా డెల్టాలో రెండవ పంటకు నీటి సరఫరా సమస్యపై నిర్ణయాన్ని తీసికొనడానికి వీలుగా తుంగభద్ర రిజర్వాయర్‌లో లభ్యంకాగల నీటి గురించి అదనపు సమాచారాన్ని అందజేయవలసిందిగా మైసూరు-ఆంధ్ర ఇంజనీర్లను ప్లానింగ్ కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ ఎం. ఎన్. ఛాకర్ కోరారు.

ప్రొఫెసర్ ఛాకర్ మొన్న ఢిల్లీ వెళ్ళేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాను తిరిగి పక్షం రోజులలో ఇక్కడికి రాగలనని, అప్పటికి తానుకోరిన సమాచారం అందగలదని భావిస్తున్నానని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనడానికి అది తోడ్పడగలదని తెలిపారు.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మొన్న ఇక్కడ ఉన్నత స్థాయి సమావేశం జరిగిన విస్మృత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రిజర్వాయర్‌లో లభించగల నీటి విషయమై వివరాలను పరిశీలించవలసిందిగా ఉభయ రాష్ట్రాల ఇంజనీర్లను ఆదేశించినట్టు తెలిపారు.

సాంఘిక, ఆర్థిక పురోభివృద్ధి

కేంద్రమంత్రి శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 3 — విదేశాల నుంచి వచ్చే ఎట్టి ప్రమాదాన్ని అయినా ఎదుర్కొనడానికి సాంఘిక, ఆర్థికాభివృద్ధిని సాధించవలసిన ప్రాధాన్యం ఎంతైనా వున్నదని కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ నందా అన్నారు.

"అనువ్రత" ఉద్యమం 16 వ వార్షిక సభకు శ్రీ నందా ప్రారంభోత్సవం చేస్తూ దేశ స్వేచ్ఛను పరిరక్షించడానికి ప్రజలు ఎట్టి త్యాగాలు చేయడానికైనా సంసిద్ధులై ఉండాలని అంటూ అత్మార్పణే ఏ జాతికైనా చివరికి విజయాన్ని చేకూర్చుతుందని అన్నారు.

సదాచార శుద్ధిమార్గాన్ని గురించి శ్రీనందా వివరిస్తూ, సాంఘిక న్యాయం స్థాపించడం, దోపిడిని నిరోధించడం, సమానత్వాన్ని సాధించడం దాని లక్ష్యమని అన్నారు.

భారతీయ సైనికుల సంక్షేమ నిధికి సిక్కిం మహారాజా పదివేల రూపాయల చెక్కును తూర్పు రంగం సేనాని లెఫ్టినెంట్ జనరల్ మానెక్ షాకు సమర్పిస్తున్నప్పటి చిత్రం

మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ (డిజిఐ)

రక్షణ ఉత్పత్తిశాఖ

చీఫ్ ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ వెహికిల్స్, వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, అహ్మద్‌నగర్ మరియు ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ హెవీ వెహికిల్స్, ఆవడిలలో ఈ దిగువ సీయబడిన ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుతున్నవి. వయస్సు 1966 జనవరి 1 వ తేదీ నాటికి నిర్ణీత వయోపరిమితిలో వుండాలి. మెయ్యాల్టు కులాలు, తెగల అభ్యర్థుల విషయంలో గరిష్ఠ వయోపరిమితి అయిదు సంవత్సరాలపాటు సడలించబడుతుంది. మిలిటరీ రిజర్విస్టులకు మరియు మిలిటరీ పెన్షనర్లకు ఎట్టి వయోనిబంధనలేదు. కాని వారి వయస్సు 1966 జనవరి 1 వ తేదీ నాటికి 55 సంవత్సరాలకు మించరూడదు. ప్రత్యేక అర్హతలు కలవారికి మరియు అనుభవం కలిగిన అభ్యర్థులకు ఎక్కువ జీతం మంజూరు చేయబడవచ్చును.

(ఎ) 6 ఫోర్‌మెన్ : రెండు ఖాళీలు మెయ్యాల్టు కులాలవారికి రిజర్వుచేయబడినవి. జీతం : రు. 450-25-575. వయోపరిమితి : 20-35 సంవత్సరాలు. అర్హతలు : మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక మోటారు పరిశ్రమలో రెండు సంవత్సరాల అనుభవంతో మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగులలో డిప్లొమా లేక మోటారు పరిశ్రమలో సూపర్‌వైజరీ కెపాసిటీలో అయిదు సంవత్సరాల అనుభవంతో ఐ. ఎస్‌సి. లేక మోటారు పరిశ్రమలో సూపర్‌వైజరీ కెపాసిటీలో పది సంవత్సరాల అనుభవంతో మెట్రిక్యులేట్.

(బి) 14 అసిస్టెంట్ ఫోర్‌మెన్ : మెయ్యాల్టు తెగలవారికి 1. మెయ్యాల్టు కులాలవారికి 3 ఖాళీలు రిజర్వు చేయబడినవి. జీతం : 370-20-450-25-500. వయోపరిమితి : 19-35 సంవత్సరాలు. అర్హతలు : మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ, లేక మోటారు పరిశ్రమలో ఒక సంవత్సరం అనుభవంతో ఆటోమొబైల్/మెకానికల్ ఇంజనీరింగ్‌లలో డిప్లొమా లేక మోటారు పరిశ్రమలో సూపర్‌వైజరీ కెపాసిటీలో మూడు సంవత్సరాల అనుభవంతో ఐ. ఎస్‌సి. లేక మోటారు పరిశ్రమలో సూపర్‌వైజరీ కెపాసిటీలో ఏడు సంవత్సరాల అనుభవంతో మెట్రిక్యులేట్.

(సి) 10 చార్జ్‌మెన్ గ్రేడ్ I : రెండు ఖాళీలు మెయ్యాల్టు కులాలవారికి [illegible] 335-15-425. వయోపరిమితి : 19-35 సంవత్సరాలు. అర్హతలు : మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ, లేక మోటారు పరిశ్రమలో కొంత అనుభవంతో ఆటోమొబైల్/ మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేక మోటారు పరిశ్రమలో రెండు సంవత్సరాల అనుభవంతో ఐ. ఎస్‌సి. లేక మోటారు పరిశ్రమలో అయిదు సంవత్సరాల అనుభవంతో మెట్రిక్.

(డి) 16 చార్జ్‌మెన్ గ్రేడ్ II : (మూడు ఖాళీలు మెయ్యాల్టు కులాలవారికి రిజర్వు చేయబడినవి). జీతం : రు. 250-10-270-15-330. వయోపరిమితి: 18-35 సంవత్సరాలు. అర్హతలు : చార్జ్‌మెన్ గ్రేడ్ 1 రు.

(ఇ) 4 సూపర్‌వైజర్లు టెక్నికల్ గ్రేడ్ II : మెయ్యాల్ తెగలు/కులాల అభ్యర్థులకు చెరొకటి రిజర్వు చేయబడినవి. జీతం : రు. 205-7-240-8-280. వయోపరిమితి : 18-35 సంవత్సరాలు. అర్హతలు : ఐ. ఎస్‌సి. లేక మోటారు ఇంజనీరింగ్ పరిశ్రమలో కొంత అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగ్/ ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేక మోటారు పరిశ్రమలో నాలుగు సంవత్సరాల అనుభవంతో మెట్రిక్.

(ఎఫ్) 11 సీనియర్ టైంకీపర్ అసిస్టెంట్స్ : (మెయ్యాల్టు కులాలకు రెండు ఖాళీలు రిజర్వు చేయబడినవి). జీతం : రు. 325-15-475-ఇబి-20-575. వయోపరిమితి : 20-35 సంవత్సరాలు. అర్హతలు : మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక మోటారు పరిశ్రమలో రెండు సంవత్సరాల అనుభవంతో మెకానికల్/ఆటో మొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేక మెకానికల్/సివిల్ రిటేలర్ లేక పారిశ్రామిక సంస్థలో ఒక సంవత్సరం అనుభవంతో. మాధ్యమిక్స్ సబ్జెక్టులో ఇంగ్లీషు సబ్జెక్టుగా ఇంటర్‌లో బి. ఎస్‌సి. (అనర్స్) (మూడు సంవత్సరాలకోర్సు) / ఎమ్. ఎస్‌సి. (పిజిస్).

(జి) 5 జూనియర్ టైంకీపర్ అసిస్టెంట్స్ గ్రేడ్ I : (మెయ్యాల్టు తెగలు / కులాల అభ్యర్థులకు చెరొకటి రిజర్వుచేయబడినవి). జీతం : రు. 210-10-2 0-15-320-ఇబి-15-425. వయోపరిమితి : 18-35 సంవత్సరాలు. అర్హతలు : బి. ఎస్‌సి. లేక మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక మోటారు పరిశ్రమలో కొంత అనుభవంతో మెకానికల్/ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా.

(హెచ్) 4 జూనియర్ టైంకీపర్ అసిస్టెంట్స్ గ్రేడ్ II : (మెయ్యాల్టు తెగలు / కులాల అభ్యర్థులకు చెరొకటి రిజర్వుచేయబడినవి.) జీతం : రు. 150-5-160-8-240-ఇబి8-280-10-300. వయోపరిమితి: 18-35 సంవత్సరాలు. అర్హతలు : బి. ఎస్‌సి, లేక మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా.

(ఐ) 13 డ్రాఫ్ట్స్‌మెన్ గ్రేడ్ I : (మెయ్యాల్టు తెగలకు 1. మెయ్యాల్టు కులాలకు / మూడు ఖాళీలు రిజర్వు చేయబడినవి) జీతం : రు. 335-15-425. వయోపరిమితి : 21-35 సంవత్సరాలు. అర్హతలు : డ్రాయింగ్ ఆఫీసులో కొంత అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగ్ లో డిగ్రీ లేక డ్రాయింగ్ ఆఫీసులో మూడు సంవత్సరాల అనుభవంతో మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేక డ్రాయింగ్ ఆఫీసులో మూడు సంవత్సరాల అనుభవంతో ఐ. ఎస్‌సి.

(జె) 6 డ్రాఫ్ట్స్‌మెన్ గ్రేడ్ II : (మెయ్యాల్టు కులాలకు రెండు ఖాళీలు రిజర్వు

యుద్ధవిరమణ పరిస్థితి :

"మొత్తంమీద కొద్దిగా మెరుగుపడినది"

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటన

ఎట్టి ప్రమాదాన్ని అయినా ఎదుర్కొనడానికి మనం సిద్ధంగా వుండాలని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 2—

పాకిస్తాన్ యుద్ధవిరమణ ఉల్లంఘనలను కొనసాగిస్తున్నప్పటికి మొత్తంమీద పరిస్థితి "కొద్దిగా మెరుగుపడిన"దని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి చెప్పారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, పాక్ నాయకుల వైరాగ్యం ఫలితంగా వారు ఇండియాకు వ్యతిరేకంగా ఉన్నట్టు ప్రసంగాలు చేస్తున్నారని తాను భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఇండియా అధీనంలో తమ భూభాగం ఎంత వున్నదో అంత భారత భూభాగంలో తమ అధీనంలో కూడా కలదని ప్రపంచానికి రుజువు చేయాలన్న ఆదుర్దాకొలదీ వారు యుద్ధవిరమణను ఉల్లంఘిస్తున్నారని ఆయన అన్నారు.

ఇండియాపై పాకిస్తాన్ తిరిగి దాడిచేసిన పక్షంలో 'దాన్ని ఎదుర్కొనాలి. తప్పక ఎదుర్కొంటాము" అని ఆయన స్పష్టం చేశారు. యుద్ధవిరమణను ఉల్లంఘించినవారిని గెంటివేయడానికి అవసరమైన చర్యలను తీసుకొనాలని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఆయన ఈ సమావేశంలో పార్లమెంట్ గత సమావేశం ముగిసినప్పటి నుంచి ఇప్పటివరకు దేశంలోను, విదేశాలలోను జరిగిన పరిణామాలను గురించి సమీక్షించారు.

యుద్ధ విరమణ, సేనల ఉపసంహరణ సమస్యలతో రాజకీయ సమస్యలను ముడిపెట్టరాదని భద్రతాసంఘానికి ఇండియా స్పష్టంచేసిందని ఆయన అన్నారు.

ఇండియా అంతరంగిక వ్యవహారాలను గురించి పాక్ విదేశాంగమంత్రి భుట్టో ప్రస్తావించినందుకు నిరసనగా భద్రతాసంఘం సమావేశంలో పాల్గొనడానికి మన విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిరాకరించారని, అంటే దీనిభావం భద్రతాసంఘం వట్లగాని, సభ్యులవట్లగాని ఇండియాకు గౌరవం లేదని కాదని శ్రీ శాస్త్రి వివరించారు.

బహుళరాజ్యసమితిని కాపాడాలని, దాన్ని మరింత పటిష్ఠంచేయాలని ఇండియా అభిలషిస్తున్నట్టు శ్రీ శాస్త్రి వివరించారు.

అంతరంగిక పరిస్థితి

అంతరంగిక పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ వనరుల సమీకరణకు బంగారం బాండ్లు, రక్షణ బాండ్లను ప్రజాఉద్యమం చేయాలని కోరారు. అద్యతనభావిలో రక్షణ, వ్యవసాయ పథకాలకు అధిక ప్రాధాన్యమివ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఇండో-పాక్ సమస్యపై భద్రతాసంఘం చర్చ

భద్రతాసంఘం సమావేశంలో ఏకగ్రీవ తీర్మానానికి కొంత కృషి జరిగింది. భద్రతా సంఘముందు కాశ్మీర్ సమస్య చర్చకు వచ్చినప్పుడల్లా కాశ్మీర్‌లో కొన్ని చిక్కులను సృష్టించడం వెనుకటినుంచి పాకిస్తాన్‌కు అలవాటని ఆయన అన్నారు. సాయుధ సంఘర్షణద్వారా కాశ్మీర్‌లో చిక్కులను సృష్టించడంలో పాకిస్తాన్ ఇటీవల విఫలం కావడంతో అక్కడ గందరగోళాన్ని సృష్టించడానికి అది ఇప్పుడు ప్రయత్నిస్తున్నదని ఈ ప్రయత్నంకూడా విఫలంకాగలదని శ్రీ శాస్త్రి అన్నారు.

కాశ్మీర్‌పై మనకు నిశ్చితాభిప్రాయాలు కలవన్న విషయం భద్రతాసంఘం సభ్యులకు తెలుసునని ఆయన చెప్పారు.

టర్కీ, మరికొన్ని దేశాలనుంచి ఆయుధాలను తీసుకొనడంద్వారా పాకిస్తాన్ తన రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసుకొంటున్నట్టు వివిధ వర్గాలద్వారా అందుకున్న వార్తలను గురించి ప్రస్తావిస్తూ టర్కీ, ఇరాన్‌లలో ఈ విషయమై దర్యాప్తు జరిపామని, తాము పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయడం లేదని వారు చెప్పారని శ్రీ శాస్త్రి వివరించారు.

అమెరికా కూడా పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయడం లేదని ఆయన అన్నారు.

"ఏది ఏమైన వెలుపలినుంచి ఎట్టి ప్రమాదం వచ్చినా దాన్ని ఎదుర్కొనడానికి మనం సన్నద్ధంగా వుండాలి" అని ఆయన ఉద్ఘాటించారు.

ఇండో-పాకిస్తాన్ వివాదంలో తన వైఖరిని అరబ్ శిఖరాగ్ర సభ ఆఫ్రికన్ రాజ్యాధినేతల సభ ఆమోదించేటట్టు చేయడానికి చేసిన కృషి విఫలమైనది.

ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల విదేశాంగ మంత్రుల సభ

ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశాన్ని గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావిస్తూ వారం రోజులక్రితంవరకు శిఖరాగ్ర సభను జరపాలని ఇండియా వలెనే అల్జీరియా కూడా కోరినదని, అయితే దురదృష్టవశాత్తు తర్వాత దాని వైఖరి మారినదని ఆయన అన్నారు. "శిఖరాగ్ర సభ ఇప్పుడు జరగలేదన్న విషయం అందరికి తెలిసినదే" అని శ్రీ శాస్త్రి చెప్పారు.

మహాసభలో సోవియెట్ యూనియన్ పాల్గొనడానికి సంబంధించిన సమస్యను వెంటనే పరిష్కరించాలని ఇండియా కోరినదని, అక్కడ జరిగిన విషయాలు సమగ్రంగా భారత ప్రతినిధివర్గం తిరిగి వచ్చిన తర్వాత తెలియగలదని ఆయన అన్నారు.

ఇండొనీసియాలో పరిణామాలు

ఇండొనీసియాలో ఇటీవల జరిగిన సంఘటనలను గురించి ప్రస్తావిస్తూ ఇండొనీసియా అంతరంగిక వ్యవహారాలలో విదేశీయుల తోడ్పాటుకి నిరసనగా అట్టి పరిణామాలు సంభవించినట్టు తోస్తున్నదని ఆయన అన్నారు. ఇండొనీసియాలో మన రాయబార కార్యాలయం ఏర్పాటైంది అమర్యాదగా చూసిన విషయాన్ని, అక్కడ మామూలు పరిస్థితులు తిరిగి ఏర్పడినప్పుడు ఆ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళగలమని చెప్పారు.

రొడీషియాలో అధిక సంఖ్యాకుల పరిపాలన ఏర్పడగలదని ఇండియా విశ్వసిస్తున్నట్టు ఆయన చెప్పారు.

అంతరంగిక వ్యవహారాలను గురించి తిరిగి ప్రస్తావిస్తూ, అగ్రస్థానాలలో తన పర్యటన విశేషాలను వివరించారు. పాకిస్తాన్ దురాక్రమణను మన సైనికులు ఎంత సమర్థంగా త్రిప్పికొట్టారో తనకు బోధపడినదని ఆయన చెప్పారు. ఆయుధాల విషయంలో పాకిస్తాన్‌ది పైచేయి అయినప్పటికి మన సైనికులు యుద్ధరంగంలో వారిని ఓడించగలిగారంటే దానికి కారణం మన సైనికుల క్రమశిక్షణ, తెలివితేటలేనని ఆయన అన్నారు. మనసేనల దేశభక్తి అసమానమైనదని ఆయన చెప్పారు.

వివిధరాష్ట్రాలలో తనువర్యటించినప్పుడు జాతి సమైక్యభావం తనకు గోచరించినదని ప్రధాని అన్నారు.

ప్రజలలో పూర్తి సంఘీభావం కలదని, చిక్కులను ఎదుర్కొనడానికి సిద్ధంగావున్నారని ఆయన చెప్పారు. ఇది మనకు విశ్వాసాన్ని మాత్రమేగాక, స్థైర్యంగా వ్యవహరించడానికి తగిన ప్రోత్సాహాన్ని ఇస్తున్నదని ఆయన అన్నారు.

కాల్వ జలాల ఒప్పందం క్రింద ప్రపంచ బ్యాంకికి మనం చెల్లించవలసిన బాకీలను గురించి పార్లమెంటులో ఒక ప్రకటన చేయగలనని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనగలదని ఆయన చెప్పారు.

శ్రీమతి కమలా చౌధురి విరాళం

సభ్యులలో ఒకరైన శ్రీమతి కమలా చౌధురి జాతీయ రక్షణ నిధికి విరాళంగా ప్రధాని శాస్త్రికి తన బంగారం గొలుసు అందజేసింది.

మరొక సభ్యుడు సేఠ్ అవధ్‌సింగ్, 1001 రూపాయలు విరాళమిస్తూ నెలకు వంద రూపాయలు ఇవ్వగలనని ప్రకటించారు.

కృష్ణానదికి తుంగభద్ర జలాల విడుదల సమస్య

21వ తేదీనాటికి నిర్ణయం జరగగలదని శ్రీ సి.సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 2 — కృష్ణా డెల్టాలో రెండవ పంటకు కృష్ణానదిలోని తుంగభద్ర జలాల విడుదల విషయమై 21 వ తేదీనాటికి ఒక నిర్ణయం జరగగలదని తాను ఆశిస్తున్నట్టు కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

లోగడవలె కృష్ణానదిలోకి తుంగభద్ర జలాలను విడుదలచేయరాదన్న మైసూర్ ప్రభుత్వం నిర్ణయంద్వారా కృష్ణా డెల్టాలో రెండవ పంట అవకాశాలు అనిశ్చితంగా వున్నవని ఆయన అన్నారు.

తమ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో రెండవ పంట పండించడానికి ఈ నీరు అవసరమని మైసూర్ ప్రభుత్వం చెబుతున్నది.

మద్రాసు ప్రభుత్వం ధరల విధానంపై వలహా రివ్యూకాకి అనధికార సంఘాన్ని నియమించింది.

నిస్సహాయులు, నిరంకుశులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2— నిస్సహాయులు, నిరంకుశులు అనిదెలా ప్రాంతంలో అక్రమంగా భూములను సాగుచేసేవారిలో రెండు రకాలు ఉన్నారు.

నిస్సహాయులు ఎక్కువగా భూములు లేనివారని, తమ బాధ్యతతోను, రాజకీయాలతోను పలుకుబడిగల వ్యక్తులు నిరంకుశులుగాను నేడు జరిగిన ఆహారపదార్థ సముగింపు సమావేశంలో రెవిన్యూ బోర్డు మొదటి సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు వర్ణించారు.

అక్రమసాగును, గండిసాగుతో సరిపోల్చరాదని ఆయన అన్నారు.

కాల్వకు గండికొట్టేవారు రాత్రులందు గండికొట్టి ఉదయాన పూడ్చివేస్తారని, నిరంకుశులు తమ ఇష్టంవచ్చినపుడు గండికొట్టి పూడ్చకుండా వదిలివేస్తారని ఆయన అన్నారు.

శ్రీ అడవి బాపిరాజు జయంతి సభ

విజయవాడలో ప్రముఖుల ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 2— రామమోహన గ్రంథాలయంవారి ఆధ్వర్యాన కళాక్షేత్రంలో శ్రీ అడివి బాపిరాజు జయంతి మొన్న సాయంత్రం శ్రీ బెల్లంకొండ రామరావు అధ్యక్షతన జరిగింది.

గ్రంథాలయ గౌరవ కార్యదర్శి శ్రీ జి.వి. రామారావు స్వాంతం పలుకుతూ శ్రీ బాపిరాజుగారిని స్మరించుకోవడానికి ఈ సభ ఏర్పాటు చేయబడిందన్నారు.

శ్రీ గూడూరు నమశ్శివాయ ప్రసంగిస్తూ బాపిరాజు చిత్రించిన "శబ్దబ్రహ్మ" చిత్రాన్ని డెన్‌మార్క్ ప్రభుత్వం కొని డెన్‌మార్క్ అర్ట్సు మ్యూజియంలో, ఉంచిందని తెలుగు దేశంలో ఆయన చిత్రకళను ఆంధ్రులు గుర్తించలేకపోవడంవల్ల ఆయన ఇబ్బందులకు గురిఅయ్యారని అన్నారు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగిస్తూ శ్రీ బాపిరాజు శ్రీ మాల్ట్రేవద్ద ఇష్టరికంచేసి చిత్రలేఖనలో మంచి కీర్తి గడించారని, ఆయన గొప్ప నవలా రచయితగా పేరుపొంది, "నారాయణరావు" గ్రంథానికి బహుమతి పొందారని, ఆయన అనేక గ్రంథాలు చదివారని, మంచివాడుగా మిత్రుల మన్ననలను పొందారని ఆయనకు తెలియని హంకుములేదని, ప్రతివిషయంమీద అనర్గళంగా ఉపన్యసించే వారని అన్నారు.

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి మాట్లాడుతూ, శ్రీ బాపిరాజుకి ప్రతి విషయం నేర్చుకోవాలనేఆసక్తిపుండేదని ఆయన పట్టుదలతో అభ్యసించేవారని అన్నారు.

శ్రీ చెరుకుపల్లి పట్టాభిరామయ్య ప్రసంగిస్తూ శ్రీ బాపిరాజు చిత్రకళా వైశిష్ట్యాన్ని కవులు తమ కావ్యాలలో వివరించగలిగితే, ప్రజలు వాటిని చదివి ఆనందించే వారని, చిత్రలేఖనానికి కవులు ప్రచారం ఇవ్వకపోవడంవల్ల మన రాష్ట్రంలో వెలుగులోకి రాలేదని, బాపిరాజు చిత్రకళా వైశిష్ట్యాన్ని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ కవితారూపంలో ప్రజలకు అందజేయాలని కోరారు.

శ్రీ ఎన్. గురుప్రసాదరావు మాట్లాడుతూ, శ్రీ బాపిరాజుకు ఆంధ్రుల చరిత్ర అంటే అపారమైన అనురాగం చూపేవారని, ఆయన నవలల్లో జాతి జీవితాన్ని ప్రతిబింబింపజేయాలనే ఆరాటం కనిపిస్తుండేదని, ఆయన ఆవేశపూరితుడుఅనే విషయం విశదమవుతుందని వివరించారు.

శ్రీ బాపిరాజు కవిగా, చిత్రకారుడుగా తనకు పరిచయమని, ఆయన "రసికమండలి"లో సభ్యుడుగా వుండేవారని, ఆయన వ్యక్తిత్వంలో రసస్వరూపం మూర్తీభవించలేదని, ఆయనలో విలక్షణమయిన మాధుర్యం గోచరించేదని, అదే అందరినీ ఆకర్షించేదని శ్రీ బెల్లంకొండ రామరావు చెప్పారు. శ్రీ బాపిరాజు నవలలను, చిత్రాలను ప్రత్యేకంగా ప్రదర్శించారు.

శ్రీ సుందరయ్య ఆరోగ్య పరిస్థితి

మాస్కో, నవంబరు 2— ప్రస్తుతం మాస్కోలో ఉదరకోశ వ్యాధికి చికిత్స పొందుతున్న భారత అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ సుందరయ్య పరిస్థితి మెరుగుగానే వున్నది. ఇక్కడ శ్రీ సుందరయ్యకు నెలరోజుల క్రితం ఉదరకోశానికి సంబంధించిన వ్యాధికి పెద్ద ఆపరేషన్ జరిగింది, ఆయన ప్రస్తుతం కోలుకుంటున్నారు.

ఆపరేషన్ జరిగిన కారణంగా శ్రీ సుందరయ్య కోలుకోవడానికి ఇంకా మూడు, నాలుగునెలల కాలం పడుతుందని డాక్టర్లు చెప్పారు. ఆసుపత్రిలో శ్రీ సుందరయ్యను పరామర్శించి వచ్చిన ఏమ్మట ఇండియా పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా ఏ.టి.ఐ. విలేకరికి ఈ విషయాన్ని తెలియజేశారు.

రాజస్థాన్ సరిహద్దులో ఉద్రిక్తపరిస్థితి

పెద్ద సంఖ్యలో ఇండో-పాక్ సేనలు తారసిల్లుతున్నట్టు ఉథాంట్ వెల్లడి

న్యూయార్క్, నవంబర్ 3—

రాజస్థాన్ ఎడారి ప్రాంతంలోని రహీమ్ యార్ ఖాన్-జైసాల్మీర్ రంగంలో యుద్ధవిరమణశ్రేణి పొడవునా అక్టోబర్ 30వ తేదీ నుంచి పరిస్థితి మరింత అధ్వాన్నంగా పరిణమించినదని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విన్న భద్రతాసంఘానికి తాజాగా అందజేసిన నివేదికలో పేర్కొన్నారు.

రహీమ్ యార్ ఖాన్-జైసాల్మీర్ ప్రాంతంలో అక్టోబర్ 31వ తేదీన బెటాలియన్ సంఖ్యలోగల భారతీయ సైనికదళాలు శతఘ్ని దళం సహాయంతో షంగార్ గ్రామంపైనా, ఘోటారి గ్రామంపైనా దాడి చేసినట్టు ఉథాంట్ తన నివేదికలో పేర్కొన్నారు.

సమితి పరిశీలక బృందం ఘోటారివద్ద యుద్ధవిరమణను సాధించినప్పటికి షంగార్ వద్దగల భారతీయ కమాండర్ దాడిని ఆపడానికి నిరాకరించారని తెలిపారు.

సమితి పరిశీలక బృందం కమాండర్ జనరల్ మాక్డొనాల్డ్ (కెనడా) స్థానికంగా వున్న భారతీయ, పాకిస్తానీ కమాండర్లను కలుసుకుని తమ తమ స్థానాలకు తిరిగివెళ్ళవలసిందిగా సైనికదళాలకు ఉత్తర్వు చేయవలసిందిగా కోరారు. అలా చేయని పక్షంలో పరిస్థితి మరింత విషమించగలదని ఆయన చెప్పారు.

ఈ సంఘర్షణ తలెత్తడానికి యుద్ధవిరమణనాటికి భారత,పాక్‌దళాలుఏస్థానాలలో వున్నవో వాటిని అంగీకరించకపోవడమే ప్రధాన కారణమని నివేదికలో పేర్కొన్నారు.

ఇదిగాక దోమెల్-బారాముల్లా, కొట్లీ-నౌషేరా, భోర్పారా-గాద్రా ప్రాంతాలలో కూడా సంఘర్షణలు జరుగుతున్నవని తెలియజేశారు.

భోర్పారా-గాద్రారంగంలో భారత సైనికులు విప్లా నుంచి పౌరులను తరలిస్తున్నారని పాకిస్తాన్ చేసిన ఫిర్యాదును సమితి పరిశీలకులు దృఢపరచారు.

పాక్ సైనిక దళాలు విప్లాపై దాడి చేసి సాక్రియా గ్రామం నుంచి హిందువుల కుటుంబాలను తరిమివేశినవని ఇండియా చేసిన ఫిర్యాదుపై సమితి పరిశీలకులు దర్యాప్తు జరుపుతున్నారు.

అక్టోబర్ 30 వ తేదీన కంపెనీ సంఖ్యలో వున్న పాక్ సైనికులు మియల్‌జార్ నుంచి సాబో, కేప్రిసింగ్ కటాలాపైపుకు తరలి వస్తున్నారని, కొంతమంది సైనికులు శకటాలలో ఘూరియా గ్రామంపైపుకు, ప్లాటూన్ సంఖ్యలోగల గస్తీదళం ఘోటారికి నైఋతిగాను వస్తున్నారని ఇండియా ఫిర్యాదు చేసింది.

గజేవాలా ప్రాంతంలో పాకిస్తాన్ జెట్ విమానం పయనించినదని సమితి పరిశీలకులు ధృవీకరించారు.

"కాశ్మీర్ విషయంలో ఇండియాను బలపరచండి"

అరబ్ రాజ్యాలకు ముస్లిం ప్రముఖుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 3— కాశ్మీర్ విషయంలో ఇండియా వైఖరిని అరబ్‌దేశాల ప్రభుత్వాలు బలపరచవలసిందిగా 23 మంది ప్రముఖ ముస్లిం నాయకులు విజ్ఞప్తి చేశారు.

అరబ్ రాజ్యాలన్నింటికి ఇక్కడ వారి దౌత్య కార్యాలయాలద్వారా తమ విజ్ఞప్తిని అందజేశారు. ఈ విజ్ఞప్తి చేసిన ప్రముఖ నాయకులలో ఢిల్లీ మేయర్ శ్రీ నూర్-ఉద్దీన్ అహమ్మద్‌కూడా ఉన్నారు.

ఆఫ్రో-ఆసియన్ సమైక్యతను విచ్ఛిన్నం కావించాలని, బ్రిటిష్ సామ్రాజ్య వాదులు కాశ్మీర్ వివాదాన్ని ప్రోత్సహించారని వీరు పేర్కొన్నారు. పాకిస్తాన్ సామ్రాజ్యవాదులకు మద్దతు చేస్తున్నట్టుగా వీరు పేర్కొన్నారు.

ఇస్లాంకు గల పేరు ప్రఖ్యాతులను పాక్ నియంతృత్వం తుడిచి వేసిందన్నారు.

భారతదేశంలో అనేకమయిన మతాలు వర్ధిల్లుతున్నాయని వీరు పేర్కొన్నారు.

ఇండియాకు బ్రిటన్ ఋణం

పక్షపాతం ప్రదర్శించలేదని ప్రకటన

లండన్, నవంబరు 3— ఇండియాకు బ్రిటిష్ సహాయ ఋణం ఇవ్వడంలో ఇండియా, పాకిస్తాన్‌లలో ఏదేశంపట్ల పక్షపాతం చూపించలేదని లార్డ్‌సభలో ఉపవిదేశాంగ మంత్రి లార్డ్ వాల్‌స్టన్ అన్నారు.

ఇండియాపట్ల పక్షపాతం చూపించినట్టు పాకిస్తాన్ ఆందోళన పడుతోందని లార్డ్ బైటన్ (లేబర్) ప్రశ్నించగా పైజవాబు చెప్పారు.

యుద్ధ సన్నాహాలకు తోడ్పడే పరికరాలను కొనుగోలు చేయరాదని, సమితి తీర్మానాలను అమలుజరపాలని షరతు విధించారా అని కన్సర్వేటివ్ సభ్యుడొకరు అడుగగా, సహాయానికి ఎట్టి షరతులు లేవని అన్నారు.

ఇండియా ఆర్థికాభివృద్ధికి అత్యవసరమైన సామగ్రిని బ్రిటన్‌నుంచి కొనుగోలు చేయడానికి 2,100 లక్షల స్టెర్లింగ్‌ల ఋణ సహాయం యిచ్చామని, సైనిక పరికరాలకు దానిని వినియోగించారని బ్రిటిష్ విదేశాంగ శాఖ ఉపమంత్రి తెలిపారు.

"చెరకు ధరలో మార్పు ఉండబోదు"

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 2— ఈ ఏడాది చెరకుధరలో ఎట్టిమార్పు ఉండబోదని శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

చెరకు కొట్టడం త్వరలో ప్రారంభం కాబోతున్నదని ఈ దశలో చెరకు ధరలను మార్చడం వ్యవసాయ దారునకు చిక్కులతో కూడినదని ఆయన అన్నారు. ఈ ఏడాదికూడా గత ఏడాది ధరలే వర్తింపగలవని ఆయన చెప్పారు.

రెవిన్యూ అధికారుల మనస్తత్వం

శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

హైదరాబాద్, నవంబర్ 3 — ఏ రైతుకైతే పెన్షన్లలో బాధపడుతున్నారో వారు స్వయంగా అర్జీ పెట్టుకుంటేనే వారి సమస్యలు పరిష్కరిస్తామనే మనస్తత్వం రెవిన్యూ అధికార్లలోనుంచి పోనంత కాలం రాష్ట్రంలో రైతు సమస్యలు తీరవని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి అన్నారు.

ఒక ప్రాంతంలో రెవిన్యూ బోర్డు వారు నీళ్లు ఉపయోగించుకోవడానికి ఉత్తరువులు జారీచేసినా, కొన్ని కారణాంతరాలవల్ల రైతులు ఆ నీళ్ళను ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నప్పుడు కూడా వారిమీద నీళ్ళపన్ను వెయ్యడం, అవి కట్టనందుకు పెన్షన్లలు వెయ్యడం ఏమి సబబు? అని శ్రీ తిమ్మారెడ్డి ప్రశ్నించారు. ఈవిషయంలో ఒక గ్రామంలో రైతులు అర్జీలు పెట్టి సమస్యను పరిష్కరించుకోవడం, ప్రక్క గ్రామాల్లోకూడా ఇదే సమస్య ఉన్నది కనుక దానినికూడా పరిష్కరించాలని ఆ ప్రాంతపు శాసన సభ్యుడు బోర్డుకు విన్నవిస్తే ఆ రైతులే స్వయంగా అర్జీలు పెట్టుకోలేదు కాబట్టి సమస్యను పరిష్కరించమన్న బోర్డు మనస్తత్వాన్ని ఏమని పిలవాలో తనకు అర్థంకాలేదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

దొంగరవాణాకు పార్లమెంటు సభ్యుని కారు వినియోగం

న్యూఢిల్లీ, నవంబర్ 3— ఇటీవల ఒక దొంగ రవాణా వ్యవహారంలో ఒక పార్లమెంటు సభ్యుని కారును వినియోగించడం జరిగిందని, దీనిపై విచారణ జరిపిన అనంతరం ఈ కారును ఎందుకు జప్తుచేయరాదో సండాయిషీ చెప్పుకొనమని కోరుతూ ఈ వ్యవహారంతో సంబంధంవున్నవారికి నోటీసులను జారీచేయడం జరిగిందని అర్థికశాఖలో స్టేట్‌మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడురాజ్యసభలో వెల్లడించారు.

ఈ కారు యజమాని బీహార్ రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యుడని శ్రీ భగత్ వివరించారు.

హైదరాబాద్‌లో బంగారం బాండ్ల కొనుగోలు

ముఖ్యమంత్రి సతీమణిచే ఆభరణాల పెట్టుబడి

హైదరాబాద్, నవంబర్ 3— రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సతీమణి శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం హైదరాబాద్ స్టేట్ బ్యాంకులో తన రెండు వంచల గ్రాముల బంగారు ఆభరణాలు రక్షణ బాండ్లకు పెట్టుబడి పెట్టారు.

మూడు సంవత్సరాల రక్షణ బాండ్లకి రాష్ట్ర ముఖ్యమంత్రి వెయ్యి రూపాయలు పెట్టుబడి పెట్టారు.

ఆరు గాజులు, మూడు గొలుసులు రెండు ఉంగరాలు. రెండు దుద్దులు, ఒక తలపిన్ను శ్రీ వెంకటేశ్వరుడి బొమ్మగల గొలుసుతోళ్ళ శ్రీమతి బ్రహ్మానందరెడ్డి పెట్టుబడి పెట్టిన బంగారు ఆభరణాలలో ఉన్నాయి.

నెల్లూరు సమీపంలో బియ్యం లారీ లూటీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, నవంబర్ 3—

నెల్లూరు జిల్లానుంచి కడపకు లారీలో రవాణా అవుతున్న 110 నెల్లూరు మొలకొలుకులు బియ్యం బస్తాలను కొంత మంది నిన్న ఉదయం లూటీచేసిన ఉదంతం నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ లూటీ ఉదంతాన్ని ధాన్యంకొలుగోలు తహశీల్దార్ శ్రీ బి. లాజరస్ జిల్లా కలెక్టర్‌కు నివేదించినట్టు తెలుస్తున్నది.

నిన్న సాయంత్రం మొలకొలుకులు బియ్యం వేసుకుని వెడుతున్న ఈలారీ బాటా వద్దనున్న చెక్‌పోస్టు వద్ద తనిఖీకి అగకుండా శరవేగంతో జిల్లా సరిహద్దును అతిక్రమించి పోతుండగా ధాన్యంకొనుగోలు తహశీల్దార్ శ్రీ బి. లాజరస్, వారి అసిస్టెంట్‌లు శ్రీయుతులు మల్లిఖార్జునం, సుబ్బరామయ్య లారీని వెంటాడినట్టు తెలుస్తున్నది.

ఆ లారీ శరవేగంతో బద్వేల్ పట్టణం వైపు ప్రయాణంచేస్తూ, బద్వేల్ పట్టణం ఇంకా ఎనిమిది మైళ్ళ దూరంలో వుండగానే ఆగిపోయింది. ఆ లారీ డ్రైవర్ అందులో ప్రయాణం చేస్తున్న ఇతర ప్రయాణీకులు లారీని విడిచిపెట్టి పారిపోయారు. ఈ విషయాన్ని పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్‌కు తెలియజేయగా, ఆ లారీని స్వాధీనంచేసుకోమని తన కానిస్టేబుల్‌కు ఉత్తర్వులిచ్చారు. కాని పోలీసులు దానిని స్వాధీనంచేసుకొనడానికి రాకముందే కొంత మందిలారీలోని 100 నెల్లూరు మొలగొలుకులు బియ్యంబస్తాలను లూటీచేసి పారిపోయారు. పోలీసులు వచ్చేటప్పటికి వట్టిలారీమాత్రం వున్నది. ఈ విషయాన్ని తహశీల్దార్‌కు తెలియజేయడం జరిగింది.

లారీని వెంటాడిన అధికారులు నెల్లూరు తిరిగివచ్చారు.

డాక్టర్ రాధాకృష్ణన్ నాగపూరు రాక

నాగపూరు, నవంబర్ 3— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం వార్ధా వెడుతూ ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు.

ఇక్కడకు చేరిన వెంటనే మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌లతో కలిసి రాష్ట్రపతి కారులో జయలుదేరి వార్ధా వెళ్ళారు.

డాక్టర్ రాధాకృష్ణన్ గాంధి స్మారక కుష్ఠువ్యాధి నివారణ సంస్థవారి ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఆయన సేవాగ్రాం సందర్శించిన తర్వాత నేటిరాత్రి తిరిగి నాగపూరు వస్తారు.

రష్యాచే "ప్రోటన్-2" రోదసినౌక ప్రయోగం

మాస్కో, నవంబర్ 3 —సోవియెట్ యూనియన్ నిన్న బ్రహ్మాండమైన "ప్రోటన్-2" రోదసీనౌకను విజయవంతంగా ప్రయోగించింది. ఈ నౌక బరువు 12.2 టన్నులు. ఇంతవరకు లక్ష్యంలోకి ప్రయోగించిన రోదసీనౌకలలో కెల్లా ఇది పెద్దది.

ఈ కొత్త రోదసీనౌకలో ప్రత్యేక శాస్త్రీయ పరికరాలు వున్నాయి. మహాశక్తివంతమైన కాస్మిక్ కిరణాలలగురించి పరిశోధన జరపడమే ఈ ప్రయోగలక్ష్యమని సోవియెట్ వార్తా సంస్థ వెల్లడించింది.

వ్యవసాయ సమస్యల పరిశీలనకు కమిషన్

ప్రధానికి రైతులు విజ్ఞప్తి చేయనున్నట్టు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 3—

వ్యవసాయానికి సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలనచేయడానికి కమిషన్‌ను నియమించవలసినదిగా 20 వ తేదీన ఇక్కడకు రానున్న ప్రధానమంత్రికి ప్రతి జిల్లా నుంచి నూరుమంది చొప్పున రైతులు వినతిపత్రం సమర్పించగలరని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి తిమ్మారెడ్డి నేడిక్కడ వ్యవసాయదారుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిన సదస్సుకువచ్చిన రైతులు చాలామంది హాజరయినారు.

వ్యవసాయానికి, రైతులకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలనచేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్‌కూడా వ్యవసాయసంఘాన్ని నియమిస్తుందని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

వ్యవసాయానికి సంబంధించి 1928 లో రాయల్ కమిషన్ నివేదిక తరువాత ఎట్టి శాస్త్రీయమైన పద్ధతిలో పరిశీలన జరగలేదన్నారు.

సమస్యను అవగాహన చేసుకోవడానికి రైతుల సదస్సు ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశంసించారు.

రాష్ట్ర రాజధానికి ప్రధాని వచ్చినప్పుడు ఏ అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించాలన్న విషయాన్ని రైతుల సమావేశం వారు నిర్ణయించారు.

నాగార్జునసాగర్ నిర్మాణం పూర్తి చేసేబాధ్యతను కేంద్రం స్వీకరించవలసిందిగా ప్రధానికి విజ్ఞప్తి చేయాలని చారు. ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తన నిధులను సత్వరవలితాంనిచ్చే చిన్నతరహా నీటి వనరులపై వెచ్చించే అవకాశం కలుగుతుంది.

చరువ్ర ప్రణాళికలో సోమిల ప్రాజెక

'కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమే'

కర్నూలు ఐక్యరాజ్యసమితి దినోత్సవసభలో స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబర్ 3 — పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన ఐక్యరాజ్యసమితి దినోత్సవసందర్భంలో స్థానిక ఎన్. సి. సి. రెజిమెంట్ కర్నల్ శ్రీ భగత్ సింగ్ సమితి వ్యవహారాలను గురించి తెలుపుతూ 1947 నుంచి కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమేనని స్పష్టంచేశారు. కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం లయన్స్ క్లబ్ కార్యక్రమాలు వివరించారు.

రాజోలు

రాజోలు, నవంబర్ 3 — ఐక్యరాజ్యసమితి 20వ వార్షికోత్సవం సందర్భంగా రాజోలు బార్ అసోసియేషన్ క్లబ్‌లో జిల్లా మున్సిఫ్ శ్రీ డి. రామలింగస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. ప్రపంచంలో శాంతిని స్థాపించడానికి సమితి చేస్తున్న కృషిని గురించి శ్రీయుతులు నేదునూరి గౌరీపతిరావు, నున్న నారాయణరావు, కె.టి. రాజారావు, వి. వి. ఎస్. కామేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు. సభకు న్యాయవాదులు, అధికారులు, అనధికారులు పలువురు హాజరయారు.

విజయవాడ

విజయవాడ, నవంబర్ 3 — సమితి దినోత్సవాన్ని స్థానిక ఇండో-అమెరికన్ సాంస్కృతిక సంఘంవారు ఇటీవలఇక్కడ తమ సంఘకార్యాలయ ఆవరణలో జరిపారు. సంఘం ప్రెసిడెంట్ శ్రీ షరీఫ్ ఐ. హుస్సేన్ అహ్మద్ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి శ్రీ ఉమర్ షరీఫ్, శ్రీ అబ్దుల్ రజీమాన్ ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు. శ్రీ ఎమ్. మెహబూబ్ అలీ వందనసమర్పణ చేశారు.

బందరు

బందరు, నవంబర్ 3— పురపాలక సంఘం ఆధ్వర్యాన ఐక్యరాజ్యసమితి దినోత్సవం మొన్న జరిగింది. సభకు పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ నన్నపనేని గోపాలరావు అధ్యక్షత వహించారు. మునిసిపల్ మేనేజర్ శ్రీ మండల సత్యనారాయణమూర్తినాయుడు ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు. ఐక్యరాజసమితి రూపొందించిన ఆశయాలను, అది సాధించిన ప్రగతిని వివరిస్తూ శ్రీ కోళ్ళపర్తి నరసింహారావు ప్రసంగించారు. ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వి.ఎ సుబ్బారావు వందనసమర్పణ గావించారు.

విశాఖ

విశాఖపట్నం, నవంబర్ 3—ఐక్యరాజ్యసమితి 20 వ వార్షికోత్సవం ఇటీవల విశాఖపట్నం రోటరీక్లబ్‌వారు శ్రీ కె. జగన్నాథరావు అధ్యక్షతన జరిపారు. యూనివర్శిటీకి చెందిన డాక్టర్ డి.వి. రమణ, డాక్టర్ ఆర్.వి. ఆర్, చంద్రశేఖరరావు ప్రసంగించారు. శ్రీ యు. జి. కె. రావు అభినందనలతో సభముగిసినది. విశాఖపట్నం అక్కయ్యపాలెం యువజన గ్రంథాలయం సభ్యులు శ్రీ బొద్దేటి అప్పారావు అధ్యక్షతన ఐక్యరాజ్యసమితి వార్షికోత్సవం జరిపారు. శ్రీ సూరిశెట్టి అన్నారావునాయుడు సమితి పుట్టుపూర్వోత్తరాలు వివరించారు. జిల్లాపరిషత్తు హాలులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన శ్రీ వి. వి. శెట్టి అధ్యక్షతన సమితి వార్షికోత్సవం జరిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ అబిడ్ హుస్సేన్, యూనివర్శిటీ రీడర్ శ్రీ గుప్తేశ్వేర్లు, డాక్టర్ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ వి. వి. జె. రాజు అభినందనలతో సభ జయప్రదంగా ముగిసింది.

గుంటూరు

గుంటూరు,నవంబర్ 3— స్థానికరోటరీ క్లబ్‌వారు ఐక్యరాజ్యసమితి 20 వ వార్షికోత్సవాన్ని ఇటీవలజరిపారు. శ్రీ గుడివాడ పుల్లారావు సమావేశానికి అధ్యక్షత వహించారు. స్థానిక అమెరికన్ సాంస్కృతిక కేంద్రం డైరక్టర్ శ్రీ సి. జనార్దనం ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, సమితి పుట్టుపూర్వోత్తరాలను, దాని ప్రయోజనాలను వివరించారు.

ఆంధ్రక్రిస్టియన్ కాలేజీలో చరిత్ర, పాలిటిక్స్ ప్రధానోపాధ్యాయకులు డాక్టర్ ఎన్. ఇసాక్ మొదలైన వారుకూడా సమావేశంలో ప్రసంగించారు. శ్రీ ఎమ్. గురుమూర్తి వందనసమర్పణ చేశారు.

ఉద్యానకృషి

బళ్ళారిలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్ళారి, నవంబర్ 3— దేశం నేడుఎదుర్కొంటున్న ఆహార సమస్యా పరిష్కారానికి రైతులు అధికోత్పత్తి సాధించి తద్వారా దేశ రక్షణకు తమ బాధ్యత నెరవేర్చుకొనవలసిందిగా జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీ డి. ఎస్. రాఘవేంద్రాచారి 27 వ తేదీన "హార్టికల్చరల్ ఫారమ్"కు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.జిల్లా హార్టికల్చరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్, తిమ్మప్పయ్య స్వాగతం చెపుతూ, 21 ఎకరాలలో పండ్లు, కూరగాయల మొక్కలు నాటుతామని దీనికి రాష్ట్ర ప్రభుత్వం పది వేల రూపాయలు మంజూరుచేసిందని చెప్పారు.

సభలో డిప్యూటీ కమిషనర్ సతీమణి వంట్లు, కూరగాయల విత్తనాలు రైతులకు పంపిణీ.

"అడవిగడ్డలు" తిని ఇరువురి దుర్మరణం

ఖమ్మం జిల్లాలో క్షామపరిస్థితి

అధికార్లు వాస్తవాన్ని తెలియజేయడంలేదని కొత్తగూడెం సమితి అధ్యక్షుని ప్రకటన

కొత్తగూడెం, నవంబర్ 3—

తిప్పనపల్లి గ్రామంలో తిండిగింజలు దొరకక అడవిదుంపలు తిని ఇరువురు మరణించారని, ఖమ్మం జిల్లాలో క్షామపరిస్థితిపై అధికార్లు సరయిన సమాచారాన్ని ప్రభుత్వానికి పంపడంలేదని కొత్తగూడెం సమితి అధ్యక్షులు శ్రీ చేకూరి కాశయ్య నేడొక ప్రకటనలో తెలిపారు.

తన ప్రకటనలో శ్రీ కాశయ్య ఇలా వివరించారు :

"ఇటీవల ఖమ్మం జిల్లా కొత్తగూడెం తాలూకా చంద్రుగొండ హల్కాలోని తిప్పనపల్లి గ్రామంలో ఆహార కొరత వలన ఇరువురు మరణించారు. ఈ ప్రాంతంలో పంటలు పోయి తీవ్రమైన కాటకపరిస్థితులు ఏర్పడినాయి. దీని నివారణకు తక్షణం ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు కూడా చేరాయి.

"శ్రీమతి సద్దెన బుచ్చమ్మ అనే 50 సంవత్సరాల వయసుగల శ్రీ గత రెండునెలల నుంచి ఆ గ్రామంలో కొనడానికి కూడా తిండిగింజలు దొరకని పరిస్థితుల వలన ఒక పూట తింటే రెండవపూట లేక, హీనపడి చివరకు "నన్నగడ్డలు" అనే అడవిగడ్డలు తిని మరణించినది. అదే గ్రామంలో 58 ఏండ్ల మిర్యాల వెంకయ్య అనే చిన్న రైతు తిండిగింజలు దొరకక, పంట పోయినందున ఏ షావుకారుకూడా ధాన్యం నాగుకు ఇవ్వనందున ఉపవాసాలతో బలహీనపడి చివరకు ప్రాణాలు వదిలాడు. కాని ఈ సంఘటనలు జరిగిన 20 రోజుల వరకు ప్రభుత్వాధికారుల దృష్టికి రాకపోవడం దురదృష్టకరం.

"తిప్పనపల్లి గ్రామం కొత్తగూడెంలోని తొమ్మిదవ ఇంక్లయిన్‌కు నాలుగు మైళ్ళ దూరంలో వున్నది. ఇక్కడ సరఫరా చేసే బియ్యం అబస్తీలోని కార్మికులకు మాత్రమే సరిపోతాయి. గ్రామాలకు ఈ దుకాణాల నుంచి బియ్యం సరఫరా చేయరు. ఉత్తర్వులు కూడా లేవు. తిప్పనపల్లి, తదితర గ్రామాలకు ఈ దుకాణాల నుంచి బియ్యం సరఫరా చేస్తున్నామని చెప్పడం, ఈ గ్రామాలలో తిండిగింజల కొరతలేదని చెప్పడం ఉన్నతాధికారులు తమ బాధ్యతను తప్పించుకోవడానికి, ప్రభుత్వం నుంచి వచ్చే మందలింపుల నుంచి తమను తాము కాపాడుకోవడానికి చేసిన ఎత్తుగడేనని నేను స్పష్టం చేయదలచాను. ఈ ప్రాంతంలో తిండిగింజలకు కొరతలేదని చెప్పడం నిజానికి విడ్డూరంగా వుంది. వాస్తవాన్ని అంగీకరించడంలో భయమెందుకు?

"ఈనాడు వాస్తవంగా ఆ గ్రామంలో, దాని పరిసర గ్రామాలలో నూటికి పదిమందికి తప్ప మిగతా వారందరికి తిండిగింజలులేవు. జిల్లాకలెక్టర్ కూడా ఆందోళన చెందవలసిన పరిస్థితి లేదని పేర్కొనడం విచిత్రమే. కలెక్టర్ స్వయంగా ఈ గ్రామాలను దర్శించి వాస్తవ పరిస్థితులను గమనించవలసిన కోరుతున్నాను.చేయడానికి పనులులేక,చేతిలో రూపాయి వుంటే, తిండిగింజలు లభించక గ్రామీణ ప్రజల జీవనం ఎంత భయానకంగా తయారయినదోచూచి తక్షణనివారణచర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

"గత జూన్ 30వ తేదీన తిప్పనపల్లి గ్రామంలోనే ఒక నాయక్ కుటుంబంలో అడవిగడ్డలు తిని స్పృహలేకుండా పడిపోయారు.దీనిని వెంటనేగ్రహించి విరుగుడికి చింతపులుపు త్రాగించగా వారు బ్రతికిబయట పడ్డారు. తిండిగింజలు లభ్యమవుతూ వుంటే అడివిగడ్డలు తినవలసిన అగత్యం ఏమి వుంది?

"ప్రభుత్వం వాస్తవ విషయాలను అంగీకరించి దాని నివారణకు తక్షణం ఏర్పాట్లు చేయడం అవసరం. అధికారులు, ప్రభుత్వం నిర్మాణాత్మక పైఖరిని అవలంబించవలెనని కోరుతున్నాను. కనీసం ప్రతి మూడు, నాలుగు గ్రామాలకు ఒక చౌకడిపోను వెంటనే ప్రారంభించి ఆకలి చావులనుంచి ప్రజలను కాపాడవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

"అంతేకాదు.పంచాయతీ సమితులు చేసే రోడ్ పనులకు ప్రజావిరాళం నిబంధనలు సడలించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి పనులు ప్రారంభించడానికి తోడ్పడవలెనని, ప్రతి సమితికి కరవు పనుల నిమిత్తం రెండు లక్షల డబ్బు సమకూర్చవలెనని అభ్యర్థిస్తున్నాను."

విజయవాడ చిల్లరవర్తక సంఘం కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, నవంబర్ 3 — విజయవాడ కాపీ, రిజైల్‌కిరాణా, జనరల్ మర్చంట్స్ అసోసియేషన్‌కు తాజాగా సూతన కార్యవర్గ సభ్యులను మొన్న జరిగిన సమావేశంలో ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ పి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు మద్దాళి రామలింగస్వామి, విశ్వనాథు నివెంకటేశ్వరరావు, కొప్పరపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి: శ్రీ కానిజేటి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ దిన్వేల సూర్యనారాయణ, కోశాధికారి: శ్రీ పల్లపోతుల రామమూర్తి.

శ్రీ ఎన్.టి. రామారావు బృందానికి తెనాలిలో సన్మాన సన్నాహాలు

ఎగ్జిబిటర్లచే కమిటీ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, నవంబర్ 3 — రక్షణ నిధి సేకరణకై ఆంధ్రప్రదేశ్‌లోపర్యటించనున్న ప్రఖ్యాత సినీ నటులు శ్రీ ఎన్. టి. రామారావు బృందాన్ని తెనాలి ఆహ్వానించి, వారిని ఘనంగా సన్మానించడానికి,అదే సమయంలో రక్షణ నిధి వసూలుకు తమ శక్తి కొలది తోడ్పడడానికి నేటి ఉదయం ఇక్కడ సమావేశమైన తెనాలి టాన్ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ నిర్ణయించారు. స్థానికస్వరాజ్యటాకీస్‌లో జరిగిన ఈ సమావేశానికి హాల్ యజమాని శ్రీ నన్నపనేని లింగారావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో సన్మాన సన్నాహాలను చురుకుగా కొనసాగించడానికి, రక్షణనిధి కార్యక్రమాన్ని ప్రజల తోడ్పాటుతో చెప్పదగ్గ మొత్తునసఫలీకరించడానికి శ్రీ లింగారావు అధ్యక్షులు, వీనస్ పిక్చర్‌ప్యాలస్ అధినేత శ్రీ వి. ఆర్. కె. ప్రసాద్ కోశాధికారి, వెంకటేశ్వరటాకీస్ ప్రొప్రయిటర్ శ్రీ ఎన్. వి, నరసింహారావు కన్వీనర్‌గా అహ్వానసంఘం కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈ విషయంలో తెనాలి పౌరులు పూర్తిసహకారాన్ని అభ్యర్థిస్తూ వారు విజ్ఞప్తి చేశారు.

బావిలోపడి స్త్రీ ఆత్మహత్య

నంద్యాలలో దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, నవంబర్ 3—స్థానిక సంజీవనగర్‌లో మొన్నరాత్రిఏడుగంటలప్రాంతంలో రంగమ్మ అనే 30 సంవత్సరాల స్త్రీ తమ ఇంటిలోగల బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కూతురు వున్నారు. ఆ సయయంలో భర్త ఇంటిదగ్గరలేడు.

టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జె. నారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష పూర్తయినది.

వివాహ మహోత్సవాలు

హిందూపురం, నవంబర్ 3— గత నెల 7 వ తేదీన పట్టణ బాపూజీ కళానికేతన్ ఉపాధ్యక్షులు, ప్రముఖ జాళి వర్తకులు చిరంజీవి కె. ఎస్. గుండయ్యకు హిందూపురం తాలూకా చిలమత్తూరు గ్రామవాసి శ్రీ బి. రామయ్యశ్రేష్ఠి కుమార్తె సౌభాగ్యవతి శాంతకుమారికి వివాహ మహోత్సవం కన్యాదాత స్వగృహంలో వైభవోపేతంగా జరిగింది. పలువురు ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

* * *

తాడేశ్వరం, నవంబర్ 3— తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా ఏడిద గ్రామకాపుర్లు శ్రీ వాలిన సంగరాజు కుమారుడు చిరంజీవి అచ్యుతరామయ్యకు పెద్దాపురం తాలూకా వడిసిలేరు గ్రామస్తులు శ్రీ పుప్పలపాటి వెంకట్రాజు ప్రథమ పుత్రిక సౌభాగ్యవతి చిట్టెమ్మకు గత నెల 23వ తేదీ రాత్రి వివాహమహోత్సవం కన్యాదాత స్వగృహంలో వైభవోపేతంగా జరిగింది. పలువురు పెద్దలు వధూవరులను ఆశీర్వదించారు.

* * *

విజయవాడ, నవంబర్ 3 —రామచంద్రపురంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ టి. రామలింగం తమ సోదరి చిరంజీవి సౌభాగ్యవతి లలితకుమారిని, గుంటూరు డి.సి.టి.ఓ శ్రీవి. జోగిసంతులు జేష్ఠపుత్రుడు చిరంజీవి నాగభూషణంకిచ్చి విజయవాడలోనిఅరండల్ సత్రంలో నేటి ఉదయం అత్యంతవైభవంగా వివాహం చేశారు. వివాహ మహోత్సవానికి పెక్కుమంది విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

సంవత్సరానికి మూడు పంటలు

రాయలం గ్రామంలో శ్రీ దండు నరసింహరాజు ఆదర్శ కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, నవంబర్ 3—పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకా విస్సాకోడేరు పంచాయతీ సమితిలోని రాయలం గ్రామంలో శ్రీ దండు నరసింహరాజుసాంద్రవ్యవసాయ పథకంకింద సంవత్సరానికి మూడు పంటలు పండించి ఈ అత్యయికస్థితిలో అధికాహారోత్పత్తికి ఆదర్శ కృషిసల్పారు.

శ్రీ నరసింహరాజు ముంజాత దాళ్వాగా తోకసన్నం (ఎన్. ఎల్. ఓ-19)వరి విత్తనం ఎన్నిక చేసి గత డిసెంబర్ 14వ తేదీన నారు పోశారు. జనవరి అయిదవ తేదీన ఊడ్పించారు.కోతకు ముందుజనుం ఎకరాకు నాలుగు సుంచాలు చల్లించారు, ఈ వరి ఎకరాకు 25 బస్తాల (75 కిలోగ్రాములు) చొప్పున దిగుబడి నిచ్చింది. జనుం మే 23వ తేదీనాటికి అరడుగుల ఎత్తు ఎదిగినది.

ఈ జనుము మూడడుగుల ఎత్తు మేరకు పొలంలో వదిలి పై మూడడుగుల భాగాన్ని కోసి ఎండబెట్టి పశుగ్రాసానికి ఉపయోగించారు. జూన్ నెలలో నీరుతగానే మిగిలి వున్న పచ్చిజనుమును దమ్ములో పడదున్నించారు. తిరిగి తోకసన్నాన్నే జూన్ 14 వ తేదీన ఊడ్పించారు. ఇది సెప్టెంబర్ 14 వ తేదీనాటికి కోతకు వచ్చినది. ఎకరాకు 20 బస్తాలు (75 కిలోగ్రాములు) రాలినది.

మూడవసారి ఆగస్ట్ 31వ తేదీన వేయేడు మడులలో నారుపోసి పుంచిన కైచుంగ్ నేటివ్-1,చీనాన్-2,పి.డి.బి-10, ఐ.ఆర్-4339, సిహెచ్,45 అనే వివిధరకాల వరి వంగడాలను సెప్టెంబర్ 19 వ తేదీన తమపొలాలలో ఊడ్పించారు. గత నెల 28 తేదీనాటికి కొన్ని ప్లాట్‌లలోని పైర్లు పొట్టదశకొచ్చాయి. ప్రస్తుతం సన్నం రెండున్నరనుంచి మూడున్నర అడుగుల ఎత్తువరకు పెరిగి జవజవలాడుతున్నది. ఇది అధమం ఎకరాకు 20 బస్తాలు పండగలదని అనుభవజ్ఞులైన రైతులు అంచనా వేస్తున్నారు.

శ్రీ నరసింహరాజు తమ అయిదెకరాల పొలంలో రెక్కప్రకారం, శాస్త్రీయ పద్ధతులతో ఈ సాగు చేయించారు. పచ్చిరొట్ట, రసాయనికపు ఎరువులు అధికంగా వాడారు. మార్టేరే ఫారం సూపరింటెండెంట్, కటక్ అగ్రికల్చరల్ కాలేజ్ రిసర్చ్ స్టేషన్ అగ్రానమిస్ట్ శ్రీ పి. ఇస్మాయిల్, జిల్లా ప్యాకేజి ప్రోగ్రాం ప్రాజక్ట్ ఆఫీసర్, కైచుంగ్ నేటివ్ - 1 స్టడీ టీమ్ వారు ఈ చేలు పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అమెరికన్ వరి పరిశీలకులు పంటకాలంలో వచ్చి పంట రికార్డ్ చేశారు.

ఈ ఆదర్శ రైతు కృషి ప్రస్తుతం నవనవలాడుతున్న సస్యంపై ప్రతిఫలిస్తున్నది. రైతు సోదరులు వచ్చి తమ పైరును చూచి వెళ్ళవలసినదిగా శ్రీ నరసింహరాజు ఆహ్వానిస్తున్నారు.

"ప్రజలతో కలసి పనిచేయండి"

మన్యప్రాంతం ఉద్యోగులకు జిల్లా అధికారి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, నవంబర్ 3— తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ ఎం, అసదుల్లా సయీద్ మొన్న అడ్డతీగల పంచాయతీ సమితికి చెందిన యార్లగడ్డరామవరంలో జరిగిన రైతుల సమావేశంలో ప్రసంగిస్తూ, అన్నిరకాల రసాయనిక ఎరువులంటే పచ్చిరొట్ట ఎరువులు చాలా శ్రేష్ఠమైనవని, అందుచేత రైతులు వీటిని విరివిగా తయారుచేసి అధికాహారోత్పత్తి సాధనకు కృషిచేయవలెనని సూచించారు.

జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ చిక్కాల రామస్వామి పంచాయతీ రాజ్య వ్యవస్థ స్థాపనోద్దేశాలు వివరించారు. మన్యప్రాంతం ప్రజలు సాంఘిక, రాజకీయ, విద్య, వైజ్ఞానిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధిని సాధించేందుకు ఇటువంటి ప్రదేశాలలో పనిచేసే ప్రతి ఉద్యోగి వారిలో కలసిపోయి హృదయపూర్వకంగా కృషిచేయవలెనని శ్రీ రామస్వామి విజ్ఞప్తి చేశారు.

సమితి స్పెషల్ గ్రేడ్ బి, డి. ఓ. శ్రీ ఎస్. బుచ్చిరాజు వందనసమర్పణ చేశారు. తర్వాత కలెక్టర్ శ్రీ అసదుల్లా సయీద్ యార్లగడ్డరామవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉద్దేశించిన స్థలాన్ని సందర్శించారు. అడ్డతీగలలోని మహిళా సంక్షేమ కేంద్రాన్ని, పశువిహార కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, మన్యప్రాంతాల సత్వరాభివృద్ధికి ప్రభుత్వోద్యోగులు, సమితి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించవలెనని కోరారు.

గొల్లలమామిడాడలో జూదరుల పట్టివేత

పెద్దాపురం, నవంబర్ 3— స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామినేని కృష్ణమూర్తి, సామర్లకోట సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. వెంకట్రావు అక్కడి సిబ్బంది సహకారంతో గత నెల 29 వ తేదీ రాత్రి పెద్దాడ, గొల్లలమామిడాడ గ్రామాలలో నిర్వహిస్తున్న జూదగృహాలపైన, సామర్లకోటలోని శ్రీ కనకదుర్గా రిక్రియేషన్ క్లబ్, వీరవెంకటసత్యనారాయణరిక్రియేషన్‌క్లబ్, అమ్యూజ్‌మెంట్ పార్క్‌లపైన దాడిచేసి 51 మంది జూదరులను అరెస్ట్‌చేశారు. ఈ సందర్భంగా రు. 410 నగదు, ఒక పెట్రోమాక్స్ లైట్, ఇతర జూద పరికరాలు స్వాధీనం చేసికొన్నారు. నిందితులపై స్థానిక ఫస్ట్ క్లాస్‌బెంచ్ మేజిస్ట్రేట్ కోర్ట్‌లోకేసుపెట్టారు.

అయిదవ అఖిలభారత రచయితల మహాసంపూర్ణ విజయం సాధించవలెనని అభిభాషించారు, బంగారం బాండ్లపట్ల ప్రజలు విశేషాదరణ చూపవలెనని, బంగారం రక్షణ పత్రాలు కొనే వారికి పన్నులు తగిస్తామని, బంగారం కొని రక్షణ నిధికి తోడ్పడవలెనని ఆయన కోరారు.

ఆదోని వైర్వేగేట్ మధ్యతరగతి నిర్మాణానికి ప్రయత్నిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. శ్రీ టి. టి. రమ్మయ్య శెట్టి వందన సమర్పణ గావించారు.

స్పిన్నింగ్ మిల్‌కు ప్రారంభోత్సవం

శ్రీ బ్రహ్మానందరెడ్డి అర్జగిరి వెంకటరెడ్డి సన్స్ వారి వెస్ట్ కాటన్ స్పిన్నింగ్ మిల్లుకు ప్రారంభోత్సవం చేశారు. ఆదోని సమితి ప్రెసిడెంట్ శ్రీ టి. జి. వి గుప్త అధ్యక్షత వహించారు. ఈ మిల్లు ప్రభుత్వం సహాయం చేస్తున్న ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో వున్నది. దీనికి శాసనసభ్యులు శ్రీ హెచ్. సీతారామరెడ్డి మేనేజింగ్ డైరక్టర్.

హాస్టల్‌కు శంకుస్థాపన

తర్వాత ముఖ్యమంత్రి ఆదోని అట్స, సైన్స్ కాలేజీ వసతి గృహానికి శంకుస్థాపన చేశారు. సభకు శ్రీ విజయ భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. కాలేజి కమిటీ అధ్యక్షులు శ్రీ టి. జి. కృష్ణమూర్తిశెట్టి అయిదు లక్షల రూపాయలు వడ్డీ లేకుండ ఋణం మంజూరు చేయించమని ముఖ్యమంత్రిని అర్థించారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. సి. సుబ్బయ్య నాయుడు వందన సమర్పణ చేశారు.

వినతిపత్రం

ఆదోని, రాయలసీమ మిల్స్ చైర్మన్, "పద్మశ్రీ" మూలాని సోమప్ప, శాసనసభ్యులు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి, కొలారి మిల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం.కె సౌజయాని శ్రీ బ్రహ్మానందరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను ఎక్కువ విధించడంవల్ల మిల్లులు ఆర్థికంగా దెబ్బ తింటున్నాయని, పొరుగు రాష్ట్రం మైసూరు నుంచి అదనపు విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రయత్నించవలెనని కోరారు.

తుంగభద్ర ప్రాజెక్ట్ దిగువకాల్వ ఆయకట్టుదారుల మహాసభ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడ జరుగుతున్న తుంగభద్ర ప్రాజెక్ట్ దిగువకాల్వ ఆయకట్టుదారుల మహాసభలో పాల్గొన్నారు. ఈ మహాసభ రెండు రోజులపాటు జరిగినది, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ చాగిరెడ్డి బాలిరెడ్డి అధ్యక్షత వహించారు, శ్రీ వి. విరూపాక్షరెడ్డి ముఖ్యమంత్రికి ప్రజలకష్టాలు వివరించారు.

శ్రీ విజయదాస్కరరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం తుంగభద్ర కాల్వకు ఏడు సార్లు గండ్లుపడ్డాయని, దీనితో నాట్లు ఆలస్యమైనాయని,730 క్యూసెక్కులు నీరు రావలసి వుండగా ఆరు వందల క్యూసెక్కులు మాత్రమే కాల్వలో ప్రవహిస్తున్నదని చెప్పారు. ముఖ్యమంత్రి సమాధానమిస్తూ తుంగభద్ర ప్రాజెక్టుకు సంబంధించిన నిధులు చాలా వున్నాయని ఈ విషయం పరిశీలిస్తామని అన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

స్థానిక "హోటల్ ప్యారడైజ్"లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగినది. శ్రీ టి.జి. తిమ్మయ్యశెట్టి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇందూ మల్ షా ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు.

రాయలసీమలో అనావృష్టి పరిస్థితి

—ఆదోనిలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఆదోని, నవంబర్ 3—

అనావృష్టి కారణంగా రాయలసీమలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇది యదృష్టకరమని, ఈ క్లిష్టసమయంలోనే ప్రజలు ఓర్పువహించి క్రమశిక్షణను పాటించవలెనని, మానవుడు మానవుడుగా జీవించడం అవసరమని గుర్తించవలెనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న ఇక్కడ పేర్కొన్నారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అనంతపురం, కర్నూలు జిల్లాలలో పర్యటిస్తూ ఆదోని వచ్చారు. వారికి శాసన సభ్యులు శ్రీ హెచ్, సీతారామరెడ్డి,శ్రీసత్యనారాయణరాజు, శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి కాంగ్రెస్ సభ్యులు, పురప్రముఖులు స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి పెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ విజయభాస్కరరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, శ్రీ కె. సి. తిమ్మారెడ్డి వున్నారు.

సాయంత్రం ఆరు గంటలకు మునిసిపల్ మైదానంలో బహిరంగ సభ జరిగింది. తొలుత ఆదోని పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ వసంతగుప్త ముఖ్యమంత్రికి స్వాగత పత్రం చదివి సమర్పించారు. సభకు జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు, ముఖ్యమంత్రికి రక్షణ నిధికై రు 62,756 ల చెక్కును శ్రీ సీతారామరెడ్డి సమర్పించారు. కుమారి శోభాదేవి తన మెడలోని బంగారపు గొలుసును రక్షణనిధికై ముఖ్యమంత్రి చేతికి అందించినది. గుంజరాతి హైస్కూల్ ఉపాధ్యాయుడు తన చేతి గడియారం విరాళంగా ఇచ్చారు. దానిని ముఖ్యమంత్రి వేలం వేయగా శ్రీ ఆలందంద్ టోపన్‌దాస్ రు 250 లకు కొని ఆ మొత్తాన్ని రక్షణనిధికి సమర్పించారు. సభలో బంగారపు వుంగరాలను ఉదారంగా ఇచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమకు గావించిన సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ, ఆహార, పారిశ్రామిక రంగాలలో అధికోత్పత్తిని సాధించవలెనని, ఆహార ధాన్యాలను జాగ్రత్తగా వాడుకోడానికి ప్రజలందరు ఒక పూట ఉపవాసం చేయవలెనని, ప్రజలు ఆత్మవిశ్వాసాన్ని స్థైర్యోత్సాహాలనుకోల్పోరాదని, నిర్విరామంగా కృషిచేసి అధికోత్పత్తిని సాధించి స్వశక్తిపైనే ఆధారపడవలెనని, మాతృభూమి పరిరక్షణకై త్యాగాలు చేసి గ్రామాలను సందర్శించాలని.

ఈ సంవత్సరం గ్రామాలలో పునాసపైర్లు జొన్న, సజ్జ పూర్తిగా దెబ్బతిన్నాయని, వర్షాభావంచే మిర్చి,వేరుశనగ, ప్రత్తి పంటలు నామమాత్రంగానే వున్నాయని, గత రెండు నెలల నుంచి వర్షాలు లేనందున ఈ తాలూకాలో ముఖ్యపంట అయిన వరి ఉత్పత్తికి కూడా ఎట్టి అవకాశం లేకపోయినదని, పశువులకు మేతబొరకడం చాలా కష్టంగా వున్నదని ఆయన తమ పాదయాత్రలో కనుగొన్నారు.

అనావృష్టి

శుక్రవారం నవంబర్ 5

[శక 1887 కార్తీక 14]

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-55 సూక్తి ముక్తావళి, 7-20 గాంధీమార్గం, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి, సా॥ 7-30 జయభేరి, 7

సర్వెశిన్ బ్రాండ్
నాణ్యమైన పోలిథిన్ పాకెట్స్
సంచులనే వాడండి.
తయారు చేయువారు
సర్వెక్ ఇండస్ట్రీస్
గాంధీనగరం విజయవాడ 3.

గొంతుగనొప్పి?
పెప్సీ
శీఘ్రముగా నివారణ నిచ్చును!
పెప్సీలో గొంతుగనొప్పి, జలుబు, మరియు బ్రాంకైటిస్‌ను... శీఘ్రముగా కలుగ కరంగ నివారణ చేయును. ఇది పిల్లలకు కూడ సురక్షితమైనది.
అన్ని జనరల్ స్టోర్స్ మరియు కెమిస్టులవద్ద కొనుడు.
SH81-FP-7 TEL

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ వినోద్ అండ్ కంపెనీ, 15/3/521-24, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, (మహబూబ్‌గంజ్), పోస్టు బాక్సు 148. హైదరాబాద్-12

కలకత్తాకు చేపల ఎగుమతి

ఎక్కువచేయడానికి రాష్ట్రప్రభుత్వ పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3— ఇండో-పాక్ వివాదంవల్ల తూర్పు బెంగాల్‌నుంచి కలకత్తాకు చేపల రవాణా నిలుపుదలచేయడం వల్ల కొరత ఏర్పడితే అదనంగా చేపలను ఎగుమతి చేయడానికిగల అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రస్తుతం రోజుకు సగటున ఒక టన్ను మంచినీటి చేపలను కలకత్తాకు ఎగుమతి చేస్తున్నారు. కలకత్తాకు చేపల ఎగుమతిని పెంపుదల చేయవలసిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరుతున్నది. కలకత్తాలో చేపలు ముఖ్యాహారం.

తూర్పు బెంగాల్‌నుంచి ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయల విలువగల చేపలను కలకత్తా దిగుమతి చేసుకొంటుంది. ఇండో-పాక్ వివాదం వల్ల ఈ దిగుమతి నిలుపుదల చేశారు.

ఎక్కువగా చేపలను ఎగుమతి చేయడానికి గల అవకాశాలను పరిశీలించడానికి రాష్ట్ర మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీ జి. వి. ఎస్ మణి ప్రస్తుతం కలకత్తాలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి కలకత్తాకు చేపల ఎగుమతిని పెంపుదల చేసే సందర్భంలో భారతీయ మత్స్య వాణిజ్య సంస్థ మేనేజింగ్ డైరెక్టరు, కేంద్ర మత్స్య పరిశ్రమాభివృద్ధి అధికారి శ్రీ మిత్రా కూడా ప్రస్తుతం కలకత్తాలో ఉన్నారు.

చేపల నిల్వను పెంచగుపరచడానికి రాష్ట్ర మత్స్యపరిశ్రమశాఖ సత్వరఫలితాల నిచ్చే పథకాన్ని అమలుపరుస్తున్నారు.

జంటనగరాలలో ఇటీవల మాంసంధర పెరిగింది. మత్స్యపరిశ్రమ శాఖవారి అమ్మకం విభాగంలో చాలా సంవత్సరాలుగా చేపలధర కిలో ఒకరూపాయి 20 పైసలుగా ఉంది. గత నెలలో మాంసంధర కిలో 3.50 రూపాయలనుంచి 4.50 రూపాయలకు పెరిగింది.

జోధ్‌పూర్‌లోని భారత వైమానిక కేంద్రంలోని అధికారులతో రక్షణ మంత్రి శ్రీ చవన్ కరచాలనం చేస్తున్నప్పటి చిత్రం

నాగభూమి సమస్యపై తిరిగి చర్చలు ప్రారంభం

—ఫిజో షిల్లాంగ్‌వచ్చే సూచనలు

షిల్లాంగ్, నవంబర్ 3—

నాగ శాంతిసంఘం సభ్యులు ముగ్గురునిన్న సాయంత్రంఇక్కడ సమావేశమై నాగభూమి సమస్యపై రెండున్నరగంటలపాటు చర్చలు జరిపి, పరిస్థితిని సింహావలోకనం చేశారు.

చర్చలకు షిల్లాంగ్ రావలసిందిగా ఫిజోను శాంతిసంఘం కోరడం, ఫిజో ఇండియాకు రావడానికి ఢిల్లీ అనుమతించడం వంటి పరిణామాల దృష్ట్యా త్వరలో ఫిజో షిల్లాంగు వచ్చే అవకాశాలు కన్పిస్తున్నట్టు ఇక్కడివారు భావిస్తున్నారు.

ఈ సంఘం సభ్యులైన శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ బి. పి. చాలిహా, రెవరెండ్ మైకేల్ స్కాట్ ఈ సమావేశానికి హాజరైనారు.

సమావేశం అనంతరం శ్రీ చాలిహా విలేకరులతో మాట్లాడుతూ పోరాటవిరమణ గడువు పొడిగించబడేటట్టు చూడడం తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ప్రస్తుతపు పోరాట విరమణగడువు ఈనెల 15వ తేదీతో ముగిసిపోతుంది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్, రెవరెండ్ స్కాట్లు ముందుగా నాగభూమికివెళ్ళి నాగ అజ్ఞాత నాయకులతో సంప్రతింపులు జరపాలని, ఆ తరువాత శ్రీ చాలిహావెళ్ళి వారిని కిలుసుకోవాలని నిర్ణయించడం జరిగింది.

నాగభూమికి వెళ్ళినప్పుడు శాంతి సంఘం నాయకులు అజ్ఞాతవర్గం నాయకులతోనే కాక నాగాలాండ్ ముఖ్యమంత్రి షిలూ అవోతోను బాప్టిస్టు చర్చి నాయకులతోను కూడా భవిష్యత్కార్యక్రమాన్ని గురించి చర్చలు జరుపుతారు.

వీలైనంత త్వరలో శాంతిసంఘం నాయకులు, ఫిజో కొలంబోలో సమావేశం కావాలని చేసిన ప్రతిపాదనను గురించి విలేకరులు జయప్రకాశ్‌ను ప్రశ్నించగా, ఈ సమావేశం బర్మాలో జరగాలన్న సూచన ఒకటి వున్నదని, బర్మాలో జరగడానికి బదులు సింహళంలో జరిగితే బాగుంటుందని తాను సూచించానని ఆయన అన్నారు.

అయితే ఫిజోను విదేశాలలో కలుసుకొనడం అన్న సూచనలకు ప్రస్తుతం విలువ లేదని ఆయన అన్నారు.

శ్రీ మురుగప్ప చెట్టియార్ మృతి

దక్షిణ ఇండియాలో ప్రముఖ పారిశ్రామిక వేత్త

మద్రాసు, నవంబర్ 3— దక్షిణ ఇండియాలో సుప్రసిద్ధ పారిశ్రామిక వేత్త శ్రీ ఎ. ఎమ్. మురుగప్ప చెట్టియార్ హృద్రోగం వల్ల మొన్న రాత్రి లండన్‌లో మృతి చెందారు. ఆయన వయస్సు 64 సంవత్సరాలు.

శ్రీ మురుగప్ప చెట్టియార్ భౌతిక దేహాన్ని అంత్యక్రియలకై ఇండియాకు తీసుకువచ్చారు.

శ్రీ మురుగప్ప చెట్టియార్ రామనాథ్ జిల్లాలోని పల్లటూరులో 1902 సంవత్సరంలో జన్మించారు. తమ విద్యాభ్యాసం ముగించిన తరువాత ఆయన వ్యాపారరంగంలో ప్రవేశించి కొలందికాలంలోనే సుప్రసిద్ధ వ్యాపారవేత్తగా పేరుపొందారు.

ట్యూబ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థను బ్రిటిష్ కంపెనీల సహకారంతో స్థాపించారు. టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, ట్యూబ్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఇండియా, టి. ఐ. మెటల్ సెక్షన్స్, రైట్‌ఖాడిల్స్ ఆఫ్ ఇండియా, డైమండ్ చైన్ లిమిటెడ్, టి. ఐ. మిల్లర్స్ లిమిటెడ్ మున్నగు కంపెనీలు శ్రీ చెట్టియార్ స్థాపించినవి. ట్యూబ్ ఇన్వెస్టిమెంట్స్ ఆఫ్ ఇండియా గ్రూప్‌లోనివే.

శ్రీ మురుగప్ప చెట్టియార్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు డైరెక్టర్ కూడా. శ్రీ చెట్టిమార్ 1949-50 సంవత్సరంలో దక్షిణ ఇండియా వాణిజ్య మండలికి అధ్యక్షులుగా వున్నారు. 1957-58 లో భారత్ సైకిల్ ఉత్పత్తిదార్ల సంఘానికి అధ్యక్షులుగాను వున్నారు. ఆయన గత పెక్కు సంవత్సరాలుగా భారతవ్యాపార వాణిజ్యమండలుల సమాఖ్య కమిటీసభ్యులు, మద్రాసు వాణిజ్యమండలి చైర్మన్ (1965-66) కూడా.

శ్రీ మురుగప్ప చెట్టియార్‌కు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

మైకేల్ స్కాట్‌కు భారత డిప్యూటీ హైకమిషనర్ లేఖ

లండన్, నవంబర్ 3 — నాగ సమస్యపై చర్చలకు ఫిజో ఇండియా వెళ్ళదలిస్తే ఆయన సురక్షితంగా ప్రయాణం చేయడానికి అవకాశాలను కల్పించడం జరుగుతుందని భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ హక్సర్ రెవరెండ్ మైకేల్ స్కాట్‌కు ఒక లేఖను వ్రాసినట్టు నే డిక్కడ అధికారికంగా వెల్లడైనది.

నాగ సమస్యపై చర్చలకుగాను షిల్లాంగు రావలసిందిగా ఫిజోను శాంతిసంఘం కోరిన విషయం పాఠకులకు విదితమే.

స్యూడిల్లీ కాలనీలో పోలీసుల లాఠీచార్జీ

న్యూఢిల్లీ, నవంబర్ 3— కాలనీ కోట్ల ముబారక్ పూరులో నేడు పోలీసులు లాఠీచార్జీ చేశారు, అయిదుగురిని అరెస్టుచేశారు.

తమ గుడిసెలను పెరికివేయడానికి వచ్చిన పోలీసులను కూలీలు నిరోధించారట. అప్పుడు పోలీసులు బలప్రయోగం చేశారట. గుడిసెలలో నివసించేవారు రాస్పురువ్వడం వల్ల పోలీసులు, గుడిసెల నిర్మూలన దళం ఉద్యోగులు సమేతంగా 19 మందికి గాయాలు తగిలాయి.

పశ్చిమబెంగాల్‌లో కడచిన పది మాసాలలో దాదాపు 120 మంది పాకిస్తాన్ గూఢచారులను అరెస్టుచేసినట్టు హోం మంత్రి శ్రీ నన్కార్ నవంబర్ రెండవతేదీన అసెంబ్లీలో తెలియజేశారు.

అక్రమ వాణిజ్య నిరోధానికి ప్రత్యేక శాసనం

న్యూఢిల్లీ, నవంబర్ 3- అక్రమ వాణిజ్య పద్ధతుల నిరోధానికి శాసనం చేయాలని గుత్త సంస్థల విచారణ సంఘం సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది.

అభివృద్ధి చెందుతున్న ఇండియా వంటి దేశంలో సంపద కొద్దిమంది చేతులలో కేంద్రీకృతమైన కారణంగా వినియోగదారులు చెల్లించవలసిన ధరలను పెంచడాన్ని కూడా శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని ఆ సంఘం సూచించిందట.

జస్టిస్ శ్రీ కె. పి. దాస్ గుప్తా అధ్యక్షతన ఏర్పాటైన ఈ సంఘం తన నివేదికను శనివారంనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఆ నివేదిక పార్లమెంట్ శీతాకాల సమావేశంలో పరిశీలనకు రావచ్చు.

గుజరాత్‌నుంచి వేరుశనగ ఎగుమతులు

నిషేధంకొనసాగింపుకుఅనుమతి

అహమదాబాద్, నవంబర్ 3— వేరుశనగకాయలు, గింజలు, నూనెల ఎగుమతులపై ఈ సంవత్సరారంభంలో గుజరాత్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను వచ్చేసంవత్సరం అక్టోబర్ వరకు పొడిగించడానికి గుజరాత్ ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం అనుమతినిచ్చినట్టు నేడిక్కడ అధికారికంగా వెల్లడైనది.

వేరుశనగ నూనెనుంచి తయారయ్యే అన్నిరకాల నూనెలకు కూడ ఈ నిషేధం వర్తిస్తుంది.

పట్నాయక్, మిత్రాలపై చర్యలు-లోకసభలో అభ్యర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 3 —

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రులు బిజూ పట్నాయక్, బిరేన్ మిత్రాలకు కొన్ని కంపెనీలలోకల లావాదేవీలపై కేంద్ర గూఢచారిశాఖ సమర్పించిన నివేదిక, ప్రత్యేక ఆడిట్ రిపోర్టుల ప్రాతిపదికపై వారిపై తగుచర్యలను తీసుకొనాలని నేడు లోకసభలో ప్రతిపక్షాల సభ్యులు తిరిగి కోరారు.

ఈ చర్యలను గైకొనాలని శ్రీ ఎస్. ఎన్. ద్వివేది కోరగా శ్రీయుతులు హీరేన్ ముఖర్జీ, ఆచార్యరంగా, యు. ఎం. త్రివేది, హెచ్. వి. కామత్ ప్రభృతులు బలపరచారు.

ఈ లావాదేవీలపై ఆడిటర్ జనరల్ నివేదిక అందగానే తగుచర్యలను తీసుకోవడం జరుగుతుందని గత మార్చి 16 వ తేదీన ప్రధాని సభలో ఇచ్చిన హామీలను వీరు ప్రస్తావించారు.

హోంమంత్రి నందా వీరికి జవాబిస్తూ, ప్రధాని ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం జరుగుతుందని, అయితే ఏ చర్యతీసుకొనాలన్నా దానికి ముందుగా అవసరమైన కార్యకలాపాలన్నీ జరగడం అవసరమని అన్నారు.

ఆడిటర్ జనరల్ నివేదికను ఒరిస్సా అసెంబ్లీకి చెందిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పరిశీలిస్తున్నదని, ముందుగా ఈ పరిశీలన ముగియవలసి వున్నదని శ్రీ నందా పేర్కొన్నారు.

శ్రీ బిజూపట్నాయక్, శ్రీ బిరేన్ మిత్రాలపై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా విచారించడానికి కమిషన్‌ను నియమించాలన్న కోర్కెను ప్రతిపక్షాల వారు నేడు తిరిగి వ్యక్తం చేశారు.

ఆడిట్ రిపోర్టును పబ్లిక్ అకౌంట్సు కమిటీ పరిశీలించడం పూర్తి అయే వరకు కమిషన్‌ను నియమించే ప్రశ్న తలఎత్తదని హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ హాథీ వివరించారు.

మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించినట్టు కేవలం సంప్రదాయాలను పాటించక పోవడమే కాక ఇతరమైన నేరాలు చేసినట్టుహూహా ప్రభుత్వానికి నమ్మకం కలిగిందా? అదే నిజమైతే ఈ వ్యక్తులిద్దరినీ ప్రజాహిత రంగం నుంచి బహిష్కరించాలన్న ప్రతిపాదన వుందా? అని శ్రీ కామత్ ప్రశ్నించారు.

శ్రీ హాథీ జవాబిస్తూ వీరిపై రాజకీయ చర్యలను ఇంతకుముందే తీసుకొనడం జరిగిందని, న్యాయ విషయకమైన చర్యలు అవసరమైతే వాటిని తరువాత తీసుకొనడం జరుగుతుందని అన్నారు.

స్వీయ విజ్ఞప్తికి బద్ధుడైన ప్రధాని

సోమవారం రాత్రి భోజనం మానడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 3—ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి, ఆయన కుటుంబసభ్యులు మొన్నటినుంచి ప్రతిసోమవారంనాడు రాత్రిపూట ఆహారం మానివేయాలని నిశ్చయించుకున్నారు.

ఈ నిర్ణయం ఆయన ఇటీవల జాతినుద్దేశించిన విజ్ఞప్తికి అనుగుణం. ఆయన గురువారం నాడు జైపూరులో ప్రసంగిస్తూ, ప్రతి సోమవారం రాత్రి భోజనం మానాలని సూచించారు.

ఆ చర్య ప్రస్తుతం కొరతగావున్న తిండిగింజలు పొదుపు కావడానికే కాక, జాతీయ సమైక్యాన్ని కూడా ప్రోది చేయగలదని ప్రధాని స్పష్టం చేశారు.

ప్రధాని విజ్ఞప్తిని పాటించడం కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంకు సులభమైంది. ఆయన సోమవారం రాత్రిపూట భోజనం మానివేయడాన్ని చాలా కాలంగా ఆచరిస్తున్నారు.

కేరళనుంచి యుద్ధరంగంలోని జవాన్లకు క్రిస్మస్ కానుకగా ఒక వ్యాగన్ కొబ్బరి కాయలను పంపడానికి సంకల్పించినట్టు ఎర్నాకుళం వార్త.

"తటస్థదేశంగా కాశ్మీర్"

అమెరికా సృష్టించదలచుకొన్నదని మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అనంతపురం, నవంబర్ 3—

కాశ్మీర్‌ను బ్రిటిష్‌వారు పాకిస్తాన్ భూభాగంగా చేయదలిస్తే, అమెరికా దానిని తటస్థదేశంగా అయినా సృష్టించి తన ప్రాబల్యం నెలకొల్పుకోవడానికి ప్రయత్నిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న ఇక్కడ విమర్శించారు.

జిల్లా కాంగ్రెస్‌కమిటీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ, నెహ్రూ విధానాలను ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి అనుసరించినందువల్లనే కాశ్మీర్‌లో విజయం చేకూరిందని, ఆ విధానాలను మార్చడానికి పూనుకోవడం ఆత్మహత్యా సదృశ్యమేనని ఉద్ఘాటించారు.

సభకు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పి. వి. చౌదరి ఆహ్వానం చెప్పారు.

మంత్రి శ్రీ నరసింహారావు కాశ్మీర్ తగాదాను విశదీకరిస్తూ, ప్రజాస్వామిక సోషలిజం లక్ష్యకుడ్డిని కొందరు కాంగ్రెస్‌వారే ఏమరచి మూడడాన్ని తీవ్రంగా విమర్శించారు. యిప్పుడు సమయంలో మనకు నిజమైన మిత్రుడుగా రష్యా అడుకొన్నదని, కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని అది గట్టిగా చెప్పిందని ఆయన వివరించారు.

కాంగ్రెస్‌లోనే కొందరు మన అలీన విధానం మారవలె నంటున్నారని, మనం అలీన విధానం అనుసరిస్తున్నందుననే మిత్రుల సహాయం అందుతున్నదని, ఇండియా అమెరికా వైపు మొగ్గాలనకొనే వారు అమెరికా కాశ్మీర్ ఇండియాలో భాగమని చెప్పడానికి సిద్ధంగావున్నదేమో నిగ్గదీసి అడగవలెనని ఆయన అభిప్రాయపడ్డారు.

"అలీన విధానం బలహీనుల విధానం కాదు. అహింసా విధానం బలహీనులకు కారన్నట్టుగానే, అలీన విధానం చేపట్టినా మంటే చేతకానితనంకాదు, లేదా చేతులు ముడుచుకొని కూచోవడంకాదు. ఎవరితోను మనం పోరాటానికి ముందు చేతులు కలపము. సమస్య స్పష్టతనుబట్టి సత్యానికే జయం కలిగేటట్టుమన ప్రవర్తనపుంటుంది" అన్నారు ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మంత్రి.

ఈ నాడు అమెరికా మనదేశం మతాతీత దేశమని తెలిసికూడా "హిందూ ఇండియా" అని ప్రచారం చేస్తున్నదని, అమెరికాను మనం మతాతీత రాజ్యంగానే గుర్తించామని, అమెరికాలో నీగ్రోలకు ఏ గతి పడుతున్నదో అలబామా సంఘటనలు గుర్తుచేశాయని, అయితే, మనం నీగ్రోలకు వైట్లైట్ కోరడంలేదని, అమెరికాలోమెజారిటీ జనం ప్రొటెస్టెంట్‌లు అయినా మనం "ప్రొటెస్టెంటుల అమెరికా" అనడంలేదని శ్రీ నరసింహారావు స్పష్టంచేశారు.

ధరవరలు

విజయవాడ, నవంబర్ 3—

బులియన్ మార్కెట్

వెండి 1 కి॥గ్రా	234.00
1 కి॥గ్రా	3.00

మద్రాసు మార్కెట్ బియ్యం ధరలు

సంబర్లు (కిచిడి) 100 కి॥గ్రా	74.06
అక్కుళ్లు	63.00

ధాన్యం ధరలు

అక్కుళ్లు 75 కి॥ గ్రా॥	29.25
సంబర్లు (కిచిడి)	34.50

అపరాలు

కందులు పాతవి 100 కి॥ గ్రా॥	79.00
మినుములు	75.00
పెసలు కొత్తవి	86.00
పెసలు పాతవి	88.00
శనగలు	162.39
వేరుశనగకాయ కొత్తవి	100.00
వేరుశనగపప్పు	152.50
వేరుశనగనూనె	318.60

2 వ వారం
పూర్తా- వైజాగ్, రామనాథ్ - నంద్యాల.
నేడే చూడండి!
వీరనారాయణ - తణుకు, రమేష్ - కడప.
A G ఫిల్మ్స్
సంపూర్ణ మహాభారతము
కలర్ చిత్రం
త్వరలో : స్వామీ - రాజమండ్రి స్వామీజీ - భీమవరం.

బారాబతిరాఫిల్ - కటక్
(ఒరిస్సా ప్రభుత్వమువారిచే అనుమతించబడినది.)
ది 31-10-65 న జరిగిన
12 వ బారాబతిరాఫిల్ 'డ్రా' వివరములు
ఫస్టుప్రయిజు రూ. 1,10,000 లు :
శ్రీ ఎ. కె. లింగప్పగౌడ, బెంగుళూరు.
టిక్కెట్ నెం: ఎడ. డబ్. 1262
రెండు సెకండు ప్రయిజులు
ఒక్కొక్కరికి రూ. 27,500 లు చొ॥న
సెకండ్ ప్రయిజులు: 1. శ్రీ ఎ. కె. రత్నం, న్యూఢిల్లీ.
టిక్కెట్ నెం: 2ఎన్.డి. 1130.
2. శ్రీ కె. పి. మహమ్మద్ షరీఫ్. లిరుబి.
టిక్కెట్ నెం: సి.వ్య. 4000.
రెండు థర్డు ప్రయిజులు
ఒక్కొక్కరికి రూ. 13,750 లు చొ॥న
థర్డు ప్రయిజులు: 1. శ్రీ నద్దిరామ్, గయ, బీహార్.
టిక్కెట్ నెం. 2బి.డబ్. 6145
2. శ్రీ విజయ ముదానంబల్, రామ్‌నాథ్ జిల్లా.
టిక్కెట్ నెం: 23.ఎన్. 8431.

13వ బారాబతిరాఫిల్ -కటక్
క్లోజింగుతేదీ 12-1-66
'డ్రా' తేదీ 13-2-66
టిక్కెట్టు రూ. 1-00 15 టిక్కెట్లు రూ. 10-00
(జోస్టేజీ అదనం)
మొత్తం రు. 2,61,866 లు
1001 గ్యారంటీడ్ ప్రయిజులలో ఇవ్వబడును.
యీ డ్రాకు ప్రీపెయిడు పుస్తకములు సిద్ధముగా యున్నవి.
డిస్ట్రిబ్యూటర్లకు ఆకర్షణీయమగు షరతులు గలవు.
—వివరములకు ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి—
పూళ్ల వెంకటేశ్వర్రావు; ప్రో॥ దయాల్ అండ్ కో
(చీఫ్ డిస్ట్రిబ్యూటరు; మరియు డ్రా కమిటీ మెంబరు)
పవరుపేట; ఏలూరు; పశ్చిమగోదావరి జిల్లా, (ఆంధ్రప్రదేశ్).

మెఱయునదంతయు మేలిమే

1. సీలుచేయబడిన బీము యూనిట్లు, కెమేరా ఫ్లాష్‌గన్‌లూ, డెటరీలైట్ల రిఫ్లెక్టర్లు
2. పరిపక్ష పరిశ్రమకు చెందిన సీసా మూతలు.
3. అందమైన ఆటోమొబైల్ పరికరములు, గృహావసరాలకై వినియోగించు యినుపసామానులు, కరెంటు లైట్లు తదితర సామగ్రి, షీల్డులు, ఎంబ్లెంలు, అటవస్తువులు మరియు బహుకరింపబడు వస్తువులు.
4. ప్లాస్టిక్ బొమ్మలు, పూజా విగ్రహములు.
5. ప్లాస్టిక్, గాజు మరియు లోహములతో తయారు గావింపబడిన గాజులు, మరియు మెఱపును కోల్పోవు లవలాకులు, గుండీలు, తల విన్నులు, ఉంగరములు, కడియములు, చెవిపోగులు.
తదితర వస్తువుల అత్యుత్తమ లోహపు మెఱపు పూతకై ఈ క్రింది వారిని సంప్రదింపగలరు.
మీనల్ మెటిలైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఆస్తే ప్రాపర్టీస్
1076, హైన్స్ రోడ్డు, పర్లీ, బొంబాయి-18.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-2.
Editor : Narla Venkateswara Rao.